అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :10 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం- 13 - సెప్టెంబర్- 2025

## భారత్‌లో లక్షల ఉద్యోగాలు గల్లంతు

ట్రంప్ అధిక టారిఫ్‌పై శశిథరూర్ తీవ్ర ఆగ్రహం

ట్రంప్ నిర్ణయంతో సూరత్ వజ్రాల పరిశ్రమలో

లక్షకు పైగా ఉద్యోగాలు పోయాయని ఆరోపణ

ఇది సుంకం కాదు, రష్యా నుంచి చమురు

కొంటున్నందుకు విధించిన కక్షపూరిత ఆంక్షలని వ్యాఖ్య

మనకన్నా ఎక్కువ చమురు కొంటున్న చైనాపై

చర్యలు లేవని, ఇది అన్యాయమని వ్యాఖ్య

ట్రంప్ విచిత్రమైన వ్యక్తి అని, ఆయన విధానాలు

అర్థరహితంగా ఉన్నాయని థరూర్ విశ్లేషణ



2

## భారత సైనికులను కరిగించే ఆయుధాన్ని చైనా ఉపయోగించింది

భారత సైనికులపై చైనా ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఆయుధ ప్రయోగం

సంచలన వ్యాఖ్యలు చేసిన అమెరికా సెనేటర్ బిల్ హ్యాగెర్టీ

ఐదేళ్ల క్రితం సరిహద్దు వివాదం సమయంలో ఈ ఘటన

మోదీ–జిన్‌పింగ్ భేటీ తర్వాత తెరపైకి వచ్చిన ఆరోపణలు

ఢిల్లీ : భారత్–చైనా సరిహద్దులో ఐదేళ్ల క్రితం చోటుచేసుకున్న ఘర్షణలో చైనా అత్యంత ప్రమాదకరమైన ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఆయుధాన్ని ప్రయోగించిందని అమెరికాకు చెందిన రిపబ్లికన్ సెనేటర్ బిల్ హ్యాగెర్టీ సంచలన ఆరోపణలు చేశారు. భారత సైనికులను కరిగించేందుకు విద్యుదయస్కాంత ఆయుధాలను చైనా వినియోగించిందని ఆయన పేర్కొనడం అంతర్జాతీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. టెన్నెస్సీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న హ్యాగెర్టీ,



2

## వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనన్న పవన్



- ఏపీలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఏర్పాటుపై పవన్ దృష్టి
- తెలుగు సినిమా పరిశ్రమకు ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ

అమరావతి : భారత రాజ్యాంగాన్ని గౌరవించి వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. బహుశా వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనని, కానీ అది తమ ప్రభుత్వంలో చెల్లదని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ) క్యాంపస్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని పవన్ తెలిపారు. ఈ ముఖ్యమైన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మిగతా..2లో

## 2034 నాటికి ఏపీ ఎలా ఉండబోతోందనే అంశాన్ని
# ఆవిష్కరించిన చంద్రబాబు

- వే2న్యూస్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌పై ప్రణాళిక ఆవిష్కరణ
- 2034 నాటికి రూ. 57 లక్షల కోట్ల జీఎస్‌డీపీ సాధనే లక్ష్యం
- ప్రతి వ్యక్తి తలసరి ఆదాయం రూ. 10 లక్షలు దాటించడమే టార్గెట్
- సూపర్ సిక్స్‌తో సంక్షేమం, ప్రణాళికలతో అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలేనని ధీమా వ్యక్తం చేసిన సీఎం



అమరావతి : రాబోయే దశాబ్ద కాలంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యమని, ఇందుకోసం ఒక స్పష్టమైన, బృహత్తరమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. 2034 నాటికి రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)ని రూ. 57 లక్షల కోట్లకు, ప్రతి వ్యక్తి తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు చేర్చడమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. 'వే2న్యూస్ సంస్థ నిర్వహించిన కాంక్లేవ్‌లో పాల్గొన్న ఆయన, 'స్వర్ణాంధ్ర–2047' విజన్‌ను ఆవిష్కరించి, భవిష్యత్ కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "కేవలం విజన్ రూపొందించడంతోనే సరిపెట్టకుండా, దాన్ని ఆచరణలో సాధ్యం చేసే దిశగా పనిచేయాలి. జాతీయ స్థాయిలో 'వికసిత్ భారత్–2047'కు అనుగుణంగా మిగతా..2లో

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు:



2

- రూ.5 లక్షల కోట్ల భూముల కోసమే ప్రైవేటీకరణ కుట్ర అంటూ షర్మిల ఆరోపణలు
- బీజేపీకి టీడీపీ, జనసేన, వైసీపీల పూర్తి సహకారం ఉందని ఆగ్రహం
- స్టీల్ ప్లాంట్ కోసం ఏపీ ఎంపీలు ఏకమవ్వాలని పిలుపు
- ఉక్కు పరిశ్రమ కోసం కాంగ్రెస్ పోరాటం ఆగదని స్పష్టీకరణ

## సెప్టెంబర్ 15 నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం

నైరుతి రుతుపవనాల తిరోగమనంపై కీలక అప్‌డేట్ ఇచ్చిన వాతవరణ శాఖ



2

అమరావతి : దేశంలో వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యంగా భావించే నైరుతి రుతుపవనాల తిరోగమనంపై భారత వాతవరణ శాఖ(ఐఎండీ) కీలక అప్డేట్ ఇచ్చింది. రుతుపవనాల తిరోగమనం సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. సాధారణంగా జూన్? 1న నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశిస్తాయి. మొదట కేరళలోకి ప్రవేశించిన ఈ రుతుపవనాలు జులై 8 నాటికి దేశమంతటా విస్తరించి వర్షాలు అందిస్తాయి. తిరిగి సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య దిశగా తిరోగమనిస్తూ అక్టోబర్ 15 నాటికి పూర్తిగా నిష్క్రమిస్తాయి.

## కోల్ ఇండియా ఉద్యోగులకు
# కేంద్రం శుభవార్త..

- బొగ్గు గని రెగ్యులర్ కార్మికులకు కోటి రూపాయల అదనపు బీమా
- కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా సౌకర్యం
- స్వాతంత్య్రం తర్వాత తొలిసారిగా ఉద్యోగులందరికీ డ్రెస్ కోడ్
- రెగ్యులర్ ఉద్యోగులకు ఎక్స్‌గ్రేషియా రూ. 25 లక్షలకు పెంపు
- సెప్టెంబర్ 17 నుంచి కొత్త ప్రయోజనాలు అమల్లోకి రానున్నాయి




2

హైదరాబాద్: బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కోల్ ఇండియాలో పని చేస్తున్న రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు భారీ ప్రయోజనాలు కల్పిస్తూ కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ఇందులో భాగంగా రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా కవరేజీతో పాటు, స్వాతంత్య్రం వచ్చిన తర్వాత మొదటిసారిగా కార్మికులు, అధికారులందరికీ ఒకేరకమైన డ్రెస్ కోడ్ ప్రవేశపెట్టనున్నట్లు

## జాతుల ఘర్షణల తర్వాత మణిపూర్‌కు
# తొలిసారి ప్రధాని మోదీ

- మణిపూర్‌లో హింసాత్మక ఘటనల తర్వాత తొలిసారి వెళ్తున్న ప్రధాని
- మోదీ మణిపూర్ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్? అగ్రనేత రాహుల్‌గాంధీ



ఢిల్లీ : జాతుల మధ్య ఘర్షణలతో రావణకాష్టంలా మారిన ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో రేపు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటించనున్నారు. ఘర్షణలు ప్రారంభమై రెండున్నరేళ్లు పూర్తైనా మోదీ అక్కడ పర్యటించకపోవడం తీవ్ర విమర్శలకు తావిచ్చిన వేళ ఆయన అక్కడ పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మోదీ పర్యటనపై చాలా రోజులుగా ప్రచారం జరుగుతున్నా ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన మణిపూర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పునీత్ కుమార్ గోయెల్ రేపు మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు ప్రధాని చురాచంద్‌పూర్‌లో ఘర్షణల్లో నిరాశ్రయులైన వారిని కలుసుకుంటారని తెలిపారు. మిగతా..2లో

## వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి కంప్లైంట్ చేస్తా'



2

- సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని కీలక ప్రకటన చేశారు.
- అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేశారు.

హైదరాబాద్: : బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సింగరేణిలో అవినీతిపై సీబీఐకి కంప్లైంట్ చేస్తామని

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై
# సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

- గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు.
- ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.
- పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.



హైదరాబాద్,: గోదావరి, కృష్ణా పుష్కరాల నిర్వహణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధిపై పలు కీలక సూచనలు చేశారు. మిగతా..2లో

## సింగరేణి బోర్డు కీలక నిర్ణయం.. ఖనిజాల తవ్వకాలపై ఫోకస్..



2

- సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతో పాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.
- రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు.

అక్షర విజేత
శనివారం- 13 - సెప్టెంబర్- 2025

మొదటి పేజి తరువాయి

## సింగరేణి బోర్డు కీలక నిర్ణయం.. ఖనిజాల తవ్వకాలపై ఫోకస్..

హైదరాబాద్: సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లో కూడా పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన ఇవాళ(శుక్రవారం) మీడియాతో మాట్లాడారు.. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతో పాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

## కోల్ ఇండియా ఉద్యోగులకు కేంద్రం శుభవార్త.. కిషన్ రెడ్డి కీలక ప్రకటన

ఆయన తెలిపారు. రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు, విశ్వకర్మ పూజను పురస్కరించుకుని ఈ సెప్టెంబర్ 17వ తేదీ నుంచి ఈ కొత్త పథకాలు అమల్లోకి వస్తాయని ఆయన స్పష్టం చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, కోల్ ఇండియాలోని రెగ్యులర్ ఉద్యోగులకు కోటి రూపాయల అదనపు బీమా లభిస్తుందని, కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 40 లక్షల వరకు బీమా వర్తిస్తుందని వివరించారు. దీంతో పాటు, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 15 లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించారు. ఉద్యోగులకు గౌరవప్రదమైన గుర్తింపు ఇవ్వాలనే లక్ష్యంతో దేశంలోని అన్ని బొగ్గు గనుల్లో ఒకేరకమైన డ్రెస్ కోడ్ తీసుకువస్తున్నామని కిషన్ రెడ్డి అన్నారు. ఈ యూనిఫామ్‌లను కోల్ ఇండియా సంస్థే అందిస్తుందని, ఇది అధికారులకు కూడా వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వ హయాంలో బొగ్గు రంగం గణనీయమైన అభివృద్ధి సాధించిందని మంత్రి తెలిపారు. దేశంలో బొగ్గు ఉత్పత్తి మొదటిసారిగా ఒక బిలియన్ టన్నులు దాటిందని, దిగుమతులు తగ్గించుకోవడం ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ. 60,000 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశామని చెప్పారు. ప్రభుత్వం కేవలం బొగ్గుపైనే కాకుండా, కీలక ఖనిజాల అన్వేషణపై కూడా దృష్టి సారించిందని, ఇందుకోసం రూ. 32,000 కోట్లతో 'నేషనల్ క్రిటికల్ మినరల్స్ మిషన్' ప్రారంభించినట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో 74 శాతం విద్యుత్ థర్మల్ పవర్ నుంచే ఉత్పత్తి అవుతున్నందున, ఇంధన భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## గోదావరి, కృష్ణా పుష్కరాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్

శాశ్వత ప్రాతిపదికన సెంట్రిక్ ఘాట్స్ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రముఖ ఆలయాలను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని శాశ్వత ఘాట్స్ నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరివాహకంలోని ఆలయాలను క్షేత్రస్థాయిలో సందర్శించి అనువైన వాటిని ఎంపిక చేయాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతోపాటు ఇతర ప్రముఖ ఆలయాలను సందర్శించి ప్రత్యేకంగా జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర పరిధిలోని జాతీయ రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరివాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతోపాటు రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. పుష్కరాల సమయంలో దాదాపు రెండు లక్షల మంది ఒకేసారి ఘాట్స్ వద్ద స్నానమాచరించేందుకు వీలుగా ఉండేలా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. ప్రతీ ఆలయానికి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరుగా ఘాట్స్ డిజైన్లు రూపొందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గోదావరి పుష్కరాల్లో పర్యాటక శాఖ, నీటిపారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

## భారత సైనికులను కరిగించే ఆయుధాన్ని చైనా ఉపయోగించింది

ఈ ఘటన 2020లో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణలకు సంబంధించి ఉండవచ్చని పరోక్షంగా సూచించారు. అయితే, ఆయన గల్వాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. "చైనా, భారత్‌ల మధ్య చాలాకాలంగా వివాదాలు, అపనమ్మకాలు ఉన్నాయి. సరిగ్గా ఐదేళ్ల క్రితం సరిహద్దు వివాదంలో భాగంగా చైనా... భారత సైనికులను కరిగించేందుకు ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ ఆయుధాన్ని ఉపయోగించింది" అని ఆయన పేర్కొన్నారు. ఈ నెలలో టియాంజిన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశమైన రెండు వారాలకే హ్యాగెర్టీ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం.

## వదిలే ప్రసక్తే లేదు.. సీబీఐకి కంప్లైంట్ చేస్తా'

కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి లో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ అని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి కాంట్రాక్ట్‌లో 25 శాతం అవినీతి జరుగుతోందని ఆరోపణలు చేశారు. దాంట్లో 10 శాతం వాటా కాంగ్రెస్ పెద్దలకు వెళ్తోందని అన్నారు. సింగరేణిలో అవినీతిని ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించం.. అవినీతిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం, సీఎంలను డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే తామే సీబీఐ కి, కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తామని ప్రకటన చేశారు.

సింగరేణిలో మార్పులు తీసుకొస్తున్నాం.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

త్వరలోనే జరగబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల విశ్వాసం పొంది హెచ్ఎంఎస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హెచ్ఎంఎస్‌లో గౌరవాధ్యక్షురాలిగా నన్ను ఎన్నుకున్నారు.. మీరిచ్చిన గౌరవాన్ని కాపాడుకుంటూ కార్మికుల బాగు కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. 'టీబీజీకేఎస్ అనేది మొన్న ఎన్నికల్లో పోటీనే చేయలేదు. గుర్తింపు సంఘం అనుకుంటున్న వాళ్లు వాపును చూసి బలుపు అనుకుంటున్నారు.. నిజానికి సింగరేణి ఎన్నికల్లో వాళ్లకు గెలిచే అంతా సీన్ లేదు. అప్పుడు ఉన్న పొలిటికల్ సిచ్యువేషన్ కారణంగా ఆ పరిస్థితి వచ్చింది. ముందుకు రాబోతోంది. హెచ్ఎంఎస్, జాగృతి సంస్థలు మొత్తం 40 వేల మంది సింగరేణి కార్మికుల కోసం పనిచేస్తాయి.ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా సరే వారికి పూర్తి స్థాయిలో భద్రత ఉండదు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌ను మనుషులే కాదన్నట్లుగా చూస్తున్నారు. అలాంటి వారికి మేము అండగా ఉంటామని కవిత భరోసా ఇచ్చారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోదీ 'సైలెంట్ కిల్లింగ్' ఆపరేషన్ చేపట్టారు: షర్మిల

అమరావతి : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్' చేపట్టారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. లక్షల కోట్ల విలువైన స్టీల్ ప్లాంట్ భూములను కైవసం చేసుకునేందుకే ఈ కుట్ర జరుగుతోందని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై ఎంబీ భవన్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై బీజేపీ నాటకాలు ఆడుతోంది. రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎంపీలు బీజేపీకి వత్తాసు పలుతుకున్నారు. 2021లో అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు... స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం టీడీపీ ఎంపీలు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్రానికి లేఖ రాశారు. ఒకప్పుడు వాజ్‌పేయి హయంలో ప్రైవేటీకరణ చేయాలని అనుకుంటే అడ్డుపడ్డాను అని ఆయన గొప్పలు చెప్పారు. మరి ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఆంధ్ర ఎంపీలు ఇచ్చిన మద్దతుతోనే. టీడీపీ, జనసేన బీజేపీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే... స్వార్థ రాజకీయాల కోసం అందరు కలిసి బీజేపీని మోస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో ఎంపీల మధ్య ఐకమత్యం లేదు. పార్లమెంట్ వేదికగా విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్ముతున్నాం అంటే ఒక్కరు మాట్లాడలేదు. పోలవరం ఎత్తు తగ్గించాం అని చెప్పినా ఐకమత్యం లేదు. ప్రజాస్వామయంగా ఎన్నికైన ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కొట్లాడాలి. విశాఖ స్టీల్ భూముల విలువ రూ.4 లేదా 5 లక్షల కోట్లు. 20 వేల ఎకరాల కోసం ప్రధాని మోదీ ఆపరేషన్ సైలెంట్ కిల్లింగ్ చేపట్టారు. అందుకే రా మెటీరియల్ ఇవ్వడం లేదు... క్యాప్టివ్ మైన్స్ ఇవ్వడం లేదు... లాజిస్టిక్స్ ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుంది" అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు.

## వైసీపీకి వేరే రాజ్యాంగం ఉందేమోనన్న పవన్

త్వరలోనే చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాలను పంచుకున్నారు. ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఒక చిన్నపాటి భారతదేశంలా ఉందని పవన్ అభిప్రాయపడ్డారు. తనకు నటనలో శిక్షణ ఇచ్చిన గురువు సత్యమూర్తి ఈ సంస్థ గురించి ఎంతో గొప్పగా చెప్పేవారని ఆయన గుర్తుచేసుకున్నారు. సమాజంలో కళలకు సరైన ప్రోత్సాహం లేకపోతే హింస పెరిగే ప్రమాదం ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలుగు సినిమా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. ఇండస్ట్రీకి అవసరమైన సౌకర్యాలు, రాయితీలపై తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామని పవన్ స్పష్టం చేశారు. అంతకుముందు, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పవన్ హాజరయ్యారు. అపార అనుభవజ్ఞుడైన రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి పదవికి మరింత గౌరవాన్ని తీసుకువస్తారని, ఆయన నేతృత్వంలో రాజ్యసభలో అర్థవంతమైన చర్చలు జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# జాతుల ఘర్షణల తర్వాత మణిపూర్‌కు తొలిసారి ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో మొత్తం 7వేల 3 వందల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారన్నారు. అనంతరం పీస్‌గ్రౌండ్‌లో మణిపూర్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తారని వివరించారు. తర్వాత రాజధాని ఇంఫాల్ వెళ్లి అక్కడ 12 వందల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తారని పేర్కొన్నారు. మైతేయ్-కుకీ తెగల మధ్య జరిగిన ఘర్షణల్లో చురాచంద్‌పుర్ తీవ్రంగా నష్టపోయింది. 260 మందికి పైగా ఇక్కడ బలయ్యారు. వేలమంది నిరాశ్రయులయ్యారు. సెప్టెంబర్ 13-15 మధ్య మోదీ మిజోరాం, మణిపుర్, అసోం, పశ్చిమ బంగాల్, బిహార్‌లలో పర్యటిస్తారు.

### మోదీ పర్యటనను స్వాగతించిన కాంగ్రెస్?

ఇదిలా ఉండగా మోదీ మణిపుర్ పర్యటనను కాంగ్రెస్ స్వాగతించింది. ఇప్పటికైనా మోదీ పర్యటించడం సంతోషించదగ్గ విషయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. గుజరాత్?లోని? జునాగఢ్? పర్యటన సందర్భంగా రాహుల్? ఈ వ్యాఖ్యలు చేశారు. ఓ వైపు మోదీ టూర్?ను మెచ్చుకుంటూనే, మరోవైపు ఓటు చోరీ విషయంలో విమర్శలు గుప్పించారు. దేశంలో ప్రధాన సమస్య ఓటు చోరీ అని, హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

### ఇది ప్రజలను అవమానించడమే!

మరోపక్క మోదీ పర్యటనను కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. మోదీ మణిపుర్?లో కేవలం మూడు గంటలు మాత్రమే పర్యటిస్తున్నారని , అంత తొందరపాటు ప్రయాణం ద్వారా ఆయన ఏమి సాధించాలని ఆశిస్తున్నారో తెలియడం లేదని అన్నారు. ఈ పర్యటన 29 నెలలుగా తన కోసం ఎదురుచూసిన మణిపుర్? ప్రజలను అవమానించడమేనని పేర్కొన్నారు. మోదీ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసింది. చురాచంద్‌పుర్ జిల్లాలో ఎయిర్?గన్‌లను నిషేధించింది. ప్రధాన ప్రాంతాలైన ఇంఫాల్?లోని దాదాపు 237 ఎకరాల కాంగ్లా కోట, చురాచంద్?పుర్?లోని పీస్? గ్రౌండ్? చుట్టూ రాష్ట్ర, కేంద్ర దళాలను పెద్ద సంఖ్యలో మోహరించింది. అధికారులు పలు చోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

### మోదీ పర్యటన రాష్ట్ర ప్రజల అదృష్టం

మణిపుర్?కు చెందిన రాజ్యసభ ఎంపీ లీషెంబా సనాజావోబా మోదీ మణిపుర్?లో పర్యటించడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. ఇలాంటి సమయంలో ఏ ప్రధాని కూడా రాష్ట్రాన్ని సందర్శించి ప్రజల మాట వినలేదన్నారు. మరోపక్క మోదీ పర్యటనను కుకీ- జో తెగ?లు స్వాగతించాయి. ఇదొక అరుదైన ఘట్టంగా అభివర్ణించాయి.

# 2034 నాటికి ఏపీ ఎలా ఉండబోతోందనే అంశాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సిద్ధం చేశాం. ఈ లక్ష్యాలను సాధించడం అసాధ్యమేమీ కాదు. కచ్చితమైన ఆలోచన, బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమే" అని అన్నారు. రాష్ట్రంలోని భాగస్వాములందరినీ కలుపుకొని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి సంబంధించిన నిర్దిష్ట లక్ష్యాలను ఆయన ప్రజల ముందుంచారు. "ఈ ఏడాది, గత ఏడాది రెండంకెల వృద్ధి సాధించగలిగాం. ఇదే స్ఫూర్తితో 2028-29 నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీని రూ. 29.29 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేరుస్తాం. ఆ తర్వాత, 2034 నాటికి జీఎస్‌డీపీని రూ. 57.21 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ. 10.55 లక్షలకు పెంచేలా ప్రణాళికలు రూపొందించాం. ఈ మెగా డ్రీమ్‌ను నిజం చేసే బాధ్యతను ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. గత అనుభవాలను గుర్తుచేసుకుంటూ, "ఒకప్పుడు భారతీయులకు ప్రపంచంలో సరైన గుర్తింపు లేని సమయంలో, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు ప్రధానిగా చేపట్టిన సంస్కరణలతో దేశ ప్రగతి పరుగులు పెట్టింది. 2038 నాటికి భారత్ ప్రపంచంలోనే నంబర్-1 స్థానానికి చేరుకుంటుంది. ఇందులో తెలుగువారి పాత్ర కీలకంగా ఉండాలి" అని ఆకాంక్షించారు. తాను గతంలో అమలు చేసిన విజన్ 2020 సాకారమైన తర్వాత కూడా ఇంకా కొందరు అనుమానాలు వ్యక్తం చేయడం సరికాదన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతామని చంద్రబాబు స్పష్టం చేశారు. "భారత్ లాంటి దేశంలో సంక్షేమం, అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాలి. సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, సంపద సృష్టి ద్వారా అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయిస్తాం. నేను కేవలం రాజకీయాల గురించే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి చెందేది కాదు, విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టించి, దాన్ని పేదలకు పంచుతున్నాం" అని వివరించారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాలుగోసారి ప్రధాని అవుతారని, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగుతుందని, ఈ విషయంలో ఎవరికీ ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# భారత్‌లో లక్షల ఉద్యోగాలు గల్లంతు

మొదటి పేజి తరువాయి



ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న అసాధారణ నిర్ణయాలు భారత్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ ఆవేదన వ్యక్తం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్న కారణంతో భారత వస్తువులపై 50 శాతం సుంకాలు విధించాలన్న ట్రంప్ నిర్ణయం దిగ్భ్రాంతికరమని అన్నారు. ఈ చర్య వల్ల ఇప్పటికే సూరత్‌లోని వజ్రాలు, ఆభరణాల పరిశ్రమతో పాటు సముద్ర ఉత్పత్తులు, తయారీ రంగాల్లో లక్షకు పైగా ఉద్యోగాలు పోయాయని ఆయన ఆరోపించారు. సముద్రపు ఆహారం, తయారీ రంగంలోనూ ఈ ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. టారిఫ్‌ల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందని వాపోయారు. సింగపూర్‌లో జరిగిన ఒక రియల్ ఎస్టేట్ సదస్సులో భారత్-అమెరికా సంబంధాలపై అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ, "ట్రంప్ చాలా చిత్రమైన వ్యక్తి. అమెరికా అధ్యక్షుడికి ఆ దేశ వ్యవస్థ అపరిమితమైన స్వేచ్ఛను ఇస్తుంది. ఆయన నిర్ణయాల వల్ల భారత ఎగుమతిదారులు తీవ్రంగా నష్టపోతున్నారు" అని ఆయన తెలిపారు. ట్రంప్ కంటే ముందు 44 లేదా 45 మంది అధ్యక్షులుగా పనిచేసినప్పటికీ వైట్ హౌస్ నుంచి ఈ రకమైన ప్రవర్తన ఎన్నడూ చూడలేదని ఆయన అన్నారు. సంప్రదాయ దౌత్య ప్రమాణాలను ట్రంప్ గౌరవించడం లేదని విమర్శించారు. భారత్‌పై విధించిన 50 శాతం సుంకంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు అదనంగా 25 శాతం పెనాల్టీ కూడా ఉందని శశిథరూర్ వివరించారు. "ఇది పన్ను కాదు, ఇది కచ్చితంగా మనపై విధించిన ఆంక్షలు. ఇది పూర్తిగా అన్యాయం. ఎందుకంటే మనకంటే చైనానే రష్యా నుంచి ఎక్కువ చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటోంది. కానీ వారిపై ఇలాంటి చర్యలు లేవు. రష్యా నుంచి చమురు కొనే అన్ని దేశాలపై ఒకే రకమైన విధానం అమలు చేయాలి కదా?" అని ఆయన ప్రశ్నించారు. ట్రంప్ వైఖరిని ఎండగడుతూ, "తనకు నోబెల్ శాంతి బహుమతి రావాలని ఒక ప్రపంచ నేత బహిరంగంగా చెప్పడం మీరెప్పుడైనా విన్నారా? చరిత్రలో ఇలా ఎప్పుడూ జరగలేదు" అని శశిథరూర్ అన్నారు. భారత్, రష్యా దేశాలవి డెడ్ ఎకానమీలు అని చెప్పడం ఎప్పుడైనా విన్నారా? ఒక దేశాధ్యక్షుడి నుంచి వినిపించకూడని భాష ఇది అని ఆయన అన్నారు. అమెరికా మార్కెట్‌లోకి ప్రవేశించడం మనకు చాలా కష్టంగా మారిందని, అయినప్పటికీ చర్చలు జరుగుతున్నాయని, వాటిపై ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. ఈ పరిస్థితుల్లో భారత్ కేవలం అమెరికాపైనే ఆధారపడకుండా తన దౌత్య, ఆర్థిక సంబంధాలను ఇతర దేశాలతో విస్తరించుకోవాలని ఆయన సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సమావేశానికి వెళ్లడం, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్‌లో పర్యటించనుండటం వంటి పరిణామాలు ఈ దిశగా జరుగుతున్న ప్రయత్నాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అమెరికా ఆంక్షల విధానం వింతగా, సమర్థించుకోలేని విధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సెప్టెంబర్ 15 నుంచి నైరుతి రుతుపవనాల తిరోగమనం


మొదటి పేజి తరువాయి



కానీ ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సెప్టెంబర్ 15 నుంచే తిరోగమనానికి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ తెలిపింది. వాయువ్య దిశగా రాజస్థాన్ నుంచి తిరుగుముఖం పడతాయని పేర్కొంది. ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా దేశంలోకి ప్రవేశించాయి. ఈ సంవత్సరం రుతుపవనాలు మే 24న కేరళలో ప్రవేశించాయి. 2009 తర్వాత రుతుపవనాలు అంచనాల కంటే ముందుగా రావడం ఇదే మొదటిసారి. 2009లో రుతుపవనాలు మే 23న ప్రవేశించాయి. జులై 8 సాధారణ తేదీకి తొమ్మిది రోజుల ముందే దేశ వ్యాప్తంగా విస్తరించాయి ఈసారి నైరుతి రుతుపవన కాలంలో దేశంలో 836.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది సాధారణ వర్షపాతం 772.5 మి.మీ. కంటే ఎనిమిది శాతం ఎక్కువ. జూన్ నంచి సెప్టెంబర్ కాలంలో 87 సెంటీమీటర్ల, దీర్ఘకాల సగటు వర్షపాతం కంటే 106 శాతం వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. 50 సంవత్సరాల సగటు వర్షపాతం 96 నుంచి 104 శాతం మధ్య నమోదైతే దానిని 'సాధారణం'గా పరిగణిస్తారు. ఇప్పటికే మన దేశంలో సాగుభూమిలో 52శాతం వర్షంపైనే ఆధాపడి రైతులు పంటలు పండిస్తారు. మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో ఈ నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి ముఖ్యమైన జలాశయాలను తిరిగి నింపడానికి ఈ రుతుపవనాలే ఆధారం. అంతేకాకుండా దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో కీలకంగా ఉంది. ఇదిలా ఉండగా, రానున్న నాలుగు పాటు తూర్పు, మధ్య భారత్?లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని గురువారం ఐఎండీ అంచనా వేసింది. సెప్టెంబర్ 16 వరకు బంగాల్, సిక్కిం, ఒడిశా, అరుణాచల్? ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, అసోం, మేఘాలయ రాష్ట్రాల్లోని భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. సెప్టెంబర్ 14 వరకు ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కరుస్తాయని తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది. కర్ణాటక, తీర ఆంధ్రప్రదేశ్, యానం, తెలంగాణ, కేరళ, మహే ప్రాంతాల్లో రాబోయే ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో తీర ఆంధ్రప్రదేశ్, యానం, రాయలసీమ ప్రాంతాల్లో బలమైన ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

# మెట్రో కనెక్టివిటీలో భారత్ అమెరికాను అధిగమిస్తుంది

**దేశంలో మెట్రో కనెక్టివిటీ గురించి కేంద్ర మంత్రి ఖట్టర్ కీలక వ్యాఖ్యలు- త్వరలో అమెరికాను అధిగమిస్తామని ధీమా**



మెట్రో రైలు కనెక్టివిటీలో భారత్ త్వరలో అమెరికాను అధిగమించి రెండో అతిపెద్ద దేశంగా అవతరిస్తుందని కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. మెట్రో రైలు నెట్ వర్క్ పొడవులో చైనా, అమెరికా తర్వాత భారత్ ప్రస్తుతం మూడో స్థానంలో ఉందని పేర్కొన్నారు. కేరళలోని కొచ్చిలో కేరళ స్థానిక స్వపరిపాలన శాఖ (ఎల్ఎస్?జీడీ) నిర్వహించిన అర్బన్ కాన్?క్లేవ్?లో ఖట్టర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో కేరళ సీఎం పినరయి విజయన్, పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

### అమెరికాను దాటేయనున్న భారత్ : కేంద్రమంత్రి ఖట్టర్

ప్రస్తుతం 1,065 కి.మీల విస్తీర్ణంలో 24 నగరాల్లో మెట్రో సేవలు పనిచేస్తున్నాయని మనోహర్ లాల్ ఖట్టర్ వెల్లడించారు. త్వరలో 1,400 కి.మీల మెట్రో నెట్ వర్క్ ఉన్న అమెరికాను భారత్ అధిగమిస్తుందని అభిప్రాయపడ్డారు. నిర్మాణంలో 955 కి.మీల మెట్రో ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. మరో ఐదు ప్రాజెక్టులు పైప్ లైన్ దశలో ఉన్నాయని స్పష్టం చేశారు. 1960లలో 20 శాతంగా ఉన్న భారతదేశ పట్టణీకరణ రేటు, 2027 నాటికి 30 శాతానికి పెరుగుతుందని తెలిపారు. 2047 నాటికి భారత్ వందో స్వాతంత్ర దినోత్సవ వేడుకల జరుపుకునేనాటికి పట్టణీకరణ 50 శాతానికి చేరుకుంటుందని అంచనా వేశారు.

### స్వచ్ఛ భారత్ మిషన్ పై ప్రశంసలు

పట్టణాభివృద్ధిలో ఈ-మొబిలిటీ ఒక కీలకమైన అంశంగా ఉందని ఖట్టర్ అభిప్రాయపడ్డారు. 10,000 కొత్త బస్సులను ఆర్డర్ చేసినట్లు పేర్కొన్నారు. పట్టణీకరణ డ్రైవ్ కింద రోడ్డు అభివృద్ధిని కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్?ను కూడా ప్రశంసించారు. 'స్వచ్ఛ భారత్' మిషన్?లో అన్ని చిన్న, పెద్ద నగరాలు పరిశుభ్రత కోసం క్రమం తప్పకుండా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. "స్వచ్ఛ భారత్ మిషన్?లో భాగంగా కొన్ని నగరాలు పరిశుభ్రతలో తరచుగా అగ్రస్థానంలో ఉంటాయి. కాబట్టి మేము 'సూపర్ స్వచ్ఛ లీగ్'ను ప్రవేశపెట్టాలని నిర్ణయించుకున్నాం. స్థిరంగా అగ్రస్థానంలో ఉన్న నగరాలను అందులో చేర్చుతాం. అయితే క్రమం తప్పకుండా తక్కువ ర్యాంక్?లో ఉన్న నగరాల కోసం ప్రత్యేక లీగ్ ఏర్పాటు చేస్తాం. పౌర సంస్థలు పట్టణ ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వ ఆదాయంపై మాత్రమే ఆధారపడకూడదు. వాటి ఆస్తులు, పన్ను ఆదాయం నుంచి వనరులను కూడా సమీకరించుకోవాలి." అని ఖట్టర్ వ్యాఖ్యానించారు.

### 'పీఎంఏవై అమలు కోసం కేంద్రంతో కేరళ సర్కార్ ఒప్పందం చేసుకోవాలి'

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) అమలు కోసం కేంద్రం ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకోవాలని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కేరళ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పీఎంఏవై రెండో దశ కింద కేంద్రం 3 కోట్ల ఇళ్లను మంజూరు చేయాలనే లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. ప్రజలకు సేవలను అందించడానికి పౌర సంస్థలు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాలకు కేరళ అర్బన్ కాన్?క్లేవ్?ను ఒక నమూనాగా అభివర్ణించారు. కేరళ వేగవంతమైన పట్టణీకరణను చూస్తోందన్నారు. "కేరళ మంత్రులు నాతో వేగవంతమైన రవాణా వ్యవస్థ గురించి మాట్లాడారు. వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్) సమర్పించమని నేను వారితో చెప్పాను. వారు అందించిన డీపీఆర్ పరిశీలించాక నిర్ణయం తీసుకుంటాం. స్థానిక, రాష్ట్ర, కేంద్ర పథకాల మధ్య తేడాను మనం గుర్తించకూడదు. అన్ని ప్రభుత్వాలు పట్టణ అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి." అని కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## అమెరికా... అమెరికా.. ఎక్కడ నుంచి ఎక్కడకు

ప్రాభవం కోల్పోతున్నప్పుడు, దానికి విరుగుడుగా ప్రత్యామ్నాయ మార్గమూ దొరకనప్పుడు విపరీత ప్రవర్తన కనపడుతుంది. వ్యక్తికైనా దేశానికైనా ఇదే వర్తిస్తుంది. ప్రపంచ దేశాల మీద ఎడాపెడా సుంకాలు విధిస్తూ అల్లకల్లోలం సృష్టిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చర్యల్లో మనకు కనపడేది ఇదే. ఆధిపత్యానికి కావాల్సిన హంగులు, ఏర్పాట్లు, మేధో విశిష్టతలు ఒక్కొక్కటిగా కోల్పోతున్నప్పుడు మర్యాదలూ, సంయమనాలూ మట్టికలిసిపోతాయి. దౌత్యనీతులు మంటగలుస్తాయి. చుట్టూ శత్రు సమూహాలు కమ్ముకొస్తున్నట్లుగా హడావుడులు హెచ్చరెత్తుతాయి. పైపైన చూస్తే ట్రంప్ లాంటి నాయకులు తమ ప్రవర్తనతో, లోతులేని ఆలోచనలతో కోరికోరి అమెరికాకు నష్టాలు తెచ్చిపెడుతున్నట్లుగా కనిపిస్తుంది. వ్యక్తుల ప్రవర్తన, వ్యక్తిత్వమే అన్నిటికీ కీలకం అనుకుంటే అసలు పరిస్థితులు అర్థంకావు. నాయకుల ప్రభావం చరిత్రగతి మీద ఉంటుంది. దాన్ని కాదనలేం. కానీ ఒక సమాజం, ఒక దేశం సంక్లిష్ట ప్రయాణాన్నీ ఆటుపోట్లనూ అర్థం చేసుకోటానికి ఎన్నో పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుంది. నిజానికి ఆ పరిస్థితుల్లో నుంచే విపరీత పోకడల నేతలు పుట్టుకొస్తారు. వాణిజ్య సుంకాలను అస్త్రాలుగా ఉపయోగించి, వివిధ దేశాల ఎగుమతులపై అనిశ్చితిని సృష్టించి, అమెరికాకు నచ్చినట్లు ఆయా దేశాల ఆర్థిక వ్యవహారాలను మార్చటానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను సునిశితంగా పరిశీలిస్తే ఒక సంక్షోభమే కనపడుతుంది. ఆధిపత్యం కోల్పోతున్న క్రమం వెల్లడవుతుంది. ఎగుమతులు తగ్గి దిగుమతులు విపరీతంగా పెరగటం అమెరికాకు నిన్నో మొన్నో మొదలవ్వలేదు. దిగుమతుల కంటే ఎగుమతులు ఎక్కువ ఉంటే ఏ దేశమైనా వాణిజ్యపరంగా మిగులును (ట్రేడ్ సర్ప్లస్) కలిగి ఉంటుంది. అమెరికా ఆ స్థానాన్ని ఎప్పుడో కోల్పోయింది. 1976 నుంచి ఇప్పటివరకూ ఏ ఏడాదిలోనూ వాణిజ్య మిగులును సాధించలేదు. రకరకాల వస్తువులు, పరికరాలు, పదార్థాలు, యంత్రాల కోసం విదేశాలపై ఆధారపడటం 50 ఏళ్లుగా కొనసాగుతోంది. ముడిసరుకులు, శ్రమశక్తి చవకగా ఉన్న దేశాల నుంచి ఎగుమతులను ప్రోత్సహించటం ఒకనాడు విధానంగా పెట్టుకుంది. అక్కడికి పెట్టుబడులనూ తరలించింది. అటువంటి దేశాలను అన్ని విధాలా వెన్నుతట్టింది. తనకు చౌకగా వస్తువులను ఎగుమతి చేసే దేశాలను స్వేచ్ఛా వాణిజ్యానికి అసలుసిసలైన ప్రతినిధులుగా కీర్తించింది. ప్రపంచీకరణ బాగా ఊపందుకున్న 1990ల తర్వాత బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఐటీ ఆధారిత, విమాన ప్రయాణం, పర్యాటక, విద్యా, మేధోహక్కుల రంగాలకు సంబంధించిన వాణిజ్యసేవల లావాదేవీల్లో అమెరికా మిగులును సాధిస్తూ వస్తున్నా, వస్తూత్పత్తి రంగాల్లో వెనుకబడి పోయింది. కిందటి ఏడాదిలో వస్తూత్పత్తి లావాదేవీల్లో 1.21 ట్రిలియన్ డాలర్ల లోటు ఉంది. సర్వీసు రంగాల్లో వచ్చిన మిగులు 293 బిలియన్ డాలర్లు ఉన్నప్పటికీ మొత్తంగా చూస్తే దాదాపు 918 బిలియన్ డాలర్ల లోటు ఏర్పడింది. ఇదొక విపత్కర పరిస్థితి. అగ్రగామి దేశానికి వాణిజ్య మిగులు ఉండటం సహజం. మొదటి ప్రపంచ యుద్ధం వచ్చేవరకూ దాదాపు వందేళ్లపాటు వాణిజ్యంలో బ్రిటన్ మిగులును సాధించింది. ఆ తర్వాత దాన్ని కోల్పోయింది. దాంతో ప్రపంచంలో ఒకటో స్థానాన్నీ కోల్పోయింది. ఆ తర్వాత ఆర్థికపరంగా చాలా మెట్లు దిగాల్సి వచ్చింది. వస్తు, యంత్ర ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్నంతవరకూ బ్రిటన్ ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది. అమెరికా కూడా ఒకప్పుడు ఆ రకంగానే తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 1980ల తర్వాత ఆసియా దేశాలు బాగా ముందంజ వేస్తున్న పరిస్థితుల్లో ఆ స్థానాన్ని అమెరికా తిరిగిపొందే అవకాశం కనపడటంలేదు. మాగా, మాగా (మేక్ అమెరికా గ్రేట్ అగెన్) అనే నినాదంపై ఎంతగా గొంతెత్తినా ఆశించిన ఫలితాన్ని సాధించటం అంత తేలికకాదు. స్వదేశంలో పెట్టుబడులు పెట్టాలని ఆపిల్, మైక్రోసాఫ్ట్, ఇంటెల్ లాంటి బడా టెక్ కంపెనీలపై విపరీత ఒత్తిళ్లు వస్తున్నా అవి ఎంతమేరకు నెరవేరతాయో ఇప్పుడే చెప్పలేం. రాజకీయ పరిస్థితులు మారిపోతే ఆ ఒత్తిళ్లూ తగ్గుతాయి. లాభాలు, ఇతరత్రా ఉండే సానుకూలతలకే కంపెనీలు ప్రాధాన్యం ఇస్తాయి. వాటి ముందు దేశభక్తి నిలబడటం కష్టం! అమెరికాతో పోల్చితే చైనా ట్రిలియన్ డాలర్ల మిగులు వాణిజ్యంలో ఉండటానికి కారణం వస్తూత్పత్తిలోనూ, శాస్త్రసాంకేతిక రంగాల్లో సాధించిన అనూహ్య అభివృద్ధే. ఆధునిక చరిత్రలోనే ఇది అపూర్వం. గ్లోబలైజేషన్ గురించి ఎన్నో పొగడ్తలతోనూ, పోటీ పునాదిగా ఆర్థిక వ్యవస్థలు మారటానికి అదెలా కారణమవుతుందో వివరిస్తూ ప్రముఖ వ్యాఖ్యాత థామస్ ఫ్రీడ్‌మన్ 2005లో 'ద వరల్డ్ ఈజ్ ఫ్లాట్' పుస్తకాన్ని రాశారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, ఐటీ ఆధారిత సర్వీసులు ప్రపంచాన్ని ఎట్లా మార్చి వేయబోతున్నాయో అప్పుడే చెప్పారు. ప్రపంచీకరణతో అన్ని దేశాలకూ సమాన అవకాశాలు దక్కుతాయని చెప్పటమే కాకుండా అందుకు ఉదాహరణలుగా బెంగళూరులో ఐటీ కంపెనీల గురించి ఘనంగా వివరించారు. అసలు 'వరల్డ్ ఈజ్ ఫ్లాట్' అన్న భావననే తాను ఇన్ఫోసిస్ ఛీఫ్‌గా ఉన్న నందన్ నిలేకని నుంచి స్వీకరించానని కూడా తెలిపారు. ఫ్రీడ్‌మన్ ఒక విషయాన్ని అనాడు చాలా స్పష్టంగా చెప్పారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమ్యాటిక్స్ (స్టెమ్) కోర్సుల్లో అమెరికన్ విద్యార్థుల సంఖ్య తగ్గిపోవటం ప్రమాదకరంగా మారుతోందనీ దాన్ని అరికట్టకపోతే తీవ్ర ప్రమాదం పొంచివుందనీ హెచ్చరించారు. ప్రపంచప్రఖ్యాతి గాంచిన విద్యా సంస్థల్లోని స్టెమ్ కోర్సుల్లో ఆసియా విద్యార్థుల ఆధిపత్యం పెరిగిపోతోందనీ, అది అలాగే కొనసాగితే కొత్త టెక్నాలజీలకు అమెరికా నాయకత్వం వహించే పరిస్థితి ఉండదనీ చెప్పారు. 2005 నాటికే చైనా, జపాన్‌ల్లో అమెరికా కంటే ఎన్నో రెట్లు ఎక్కువగా స్టెమ్ సబ్జెక్టుల్లో చదివే విద్యార్థులు ఉన్నారు. తాజా లెక్కల ప్రకారం ఈ ఏడాదిలో చైనాలో స్టెమ్ కోర్సుల్లో పీహెచ్‌డీ పూర్తిచేసే పరిశోధక విద్యార్థులు 77,000 మంది ఉంటే అమెరికాలో

## ఇజ్రాయెల్ ఘాతుకం



గాజాలో రెండేళ్లుగా తాను సాగిస్తున్న దుశ్చర్యలను చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయిన ప్రపంచానికి ఇజ్రాయెల్ ఊహించని షాక్ ఇచ్చింది. కాల్పుల విరమణ ఒప్పందంపై ఖతార్ రాజధాని దోహాలో సమావేశమైన హమాస్ రాజకీయ బృందాన్ని లక్ష్యంగా చేసుకుని మంగళవారం వైమానిక దాడులకు తెగబడి ఆరుగురిని హతమార్చింది. రాయబార కార్యాలయాలు, సూపర్ మార్కెట్లు, పాఠశాలలు ఉన్న కట్టుదిట్టమైన భద్రత గల ప్రాంతంలో దాడి జరపటాన్ని గమనిస్తే ఇజ్రాయెల్ దేన్నీ ఖాతరు చేయదల్చు కోలేదని స్పష్టమవుతోంది. కాల్పుల విరమణ సాకారమై, హమాస్ చెరలోని బందీలు విడుదల కావాలని ఇజ్రాయెల్ కూడా కోరుకుంటోంది. కనీసం పైకి అలా చెబుతోంది. ఒప్పందానికి హమాస్‌కు ఇదే చిట్టచివరి అవకాశమని అమెరికా హెచ్చరించిన నేపథ్యంలోనే ఆ సంస్థ సమావేశమైంది. రెండేళ్లుగా ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు ఖతార్ ప్రయత్నిస్తోంది. అందుకు అమెరికా, ఇజ్రాయెల్ మద్దతుంది. హమాస్‌ను ఒప్పించాల్సిన అవసరం ఏర్పడినప్పుడల్లా ఆ రెండూ ఖతార్‌నే ఆశ్రయించేవి. పైగా అమెరికాకు అది అత్యంత సన్నిహిత దేశం. పశ్చిమాసియాలోని అతి పెద్ద అమెరికా సైనిక స్థావరం ఆ దేశంలోనే ఉంది. ఇటీవల ట్రంప్ ఖతార్ వచ్చినప్పుడు ఆయనకు అత్యంత విలాసవంతమైన బోయింగ్%-%747 జెట్ విమానాన్ని కానుకగా సమర్పించుకుంది. అమెరికాతో లక్ష కోట్ల డాలర్ల రక్షణ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇన్ని 'మంచి లక్షణాలు' గల దేశంపై ఇజ్రాయెల్ ఎట్లా దాడి చేయగలిగిందన్నదే గల్ఫ్ దేశాల రాజధానుల్లో ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం. గాజాలో శాంతి నెలకొనకుండా చూడటమే ఇజ్రాయెల్ ఉద్దేశంగా కనబడుతోందని ఖతార్ ప్రధాని షేక్ మహమ్మద్ చేసిన వ్యాఖ్య నిజమే కావొచ్చుగానీ... అందుకు ఖతార్ సహా గల్ఫ్ దేశాల బాధ్యత కూడా ఉంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాద చర్యకు పాల్పడి 1,195 మందిని అమానుషంగా కాల్చిచంపి 250 మంది పౌరులను అపహరించింది. ప్రపంచ దేశాలన్నీ ఆ ఘాతుకాన్ని ఖండించాయి. ప్రతీకారం పేరుతో ఈ రెండేళ్లలో ఇజ్రాయెల్ 64,656 మంది పాలస్తీనా పౌరులను పొట్టనబెట్టుకుంది. రేపో మాపో పూర్తిగా గాజాను అధీనంలోకి తెచ్చుకోబోతోంది. ఈ కాలమంతా గల్ఫ్ దేశాలు చోద్యం చూశాయి. సిరియా, లెబనాన్, ఇరాన్, ఇరాక్, యెమెన్‌లలో అది వైమానిక దాడులు సాగించినా మౌనంగా ఉండిపోయాయి. దాని పర్యవసానంగానే 'మిత్రదేశం'గా ఉన్న ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడికి దిగింది. మరో దేశం సార్వభౌమ త్వాన్ని దెబ్బతీసేందుకు ఏ దేశమూ పూనుకోరాదని ఐక్యరాజ్యసమితి చార్టర్ నిర్దేశిస్తోంది. అలాచేస్తే అది దురాక్రమణే అవుతుందంటున్నది. కానీ తాను అన్నిటికీ అతీతమని ఇజ్రాయెల్ భావన. గల్ఫ్ దేశాలన్నీ కలిసి ఏదో ఒకటి చేయాలని ఖతార్ ఇచ్చిన పిలుపుతో గురువారం సమావేశం జరిగింది. త్వరలో అరబ్%-%ఇస్లామిక్ శిఖరాగ్ర సదస్సు కూడా ఉంటుందంటున్నారు. అయితే ఆ 'ఏదో ఒకటి' సైనిక చర్య అయితే కాదు. కనీసం ఆ ఆలోచన చేసినా అమెరికా నొచ్చుకుంటుందని వాటికి తెలుసు. అమెరికా%-%గల్ఫ్ దేశాల బంధం ఉభయ తారకం. అమెరికా సైనిక సాయంపై గల్ఫ్ ఆధారపడి ఉండగా... పశ్చిమాసియాలో తన పలుకుబడి చెక్కుచెదరకుండా ఉండటానికి గల్ఫ్ దేశాల అవసరం అమెరికాకుంది. ఈ అమరికను మార్చటమే ఇజ్రాయెల్ ఆంతర్యం కావొచ్చు. ఎటూ గాజా హస్తగతం కాబోతున్నది కనుక, ఇదే అదునుగా ఈ ప్రాంతంలో తానే ప్రధాన కేంద్రంగా ఉండాలని ఇజ్రాయెల్ భావిస్తున్నట్టు కనబడుతోంది. కానీ అదంత సులభం కాదు. సౌదీ, యూఏఈ, ఖతార్, ఒమన్, కువైట్, బహ్రెయిన్‌ల సమష్టి మదుపు నిధి 4 లక్షల కోట్ల డాలర్ల పైమాటే. ఈ సంపద ఆసరాతో గల్ఫ్ దేశాలు ప్రపంచ ఇంధన మార్కెట్లను శాసించగలవు. గణనీయంగా పలుకుబడి పెంచుకోగలవు. అందుకే 'ఏదో ఒకటి' చేయాలన్న ఖతార్ పిలుపుపై ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. తమ చాప కిందకు నీళ్లొస్తుంటే చూస్తూ ఊరుకోవటం ఆత్మహత్యా సదృశమని గల్ఫ్ దేశాలు ఇప్పటికైనా గుర్తించాలి. ఈ సంక్షోభ సమయంలో అమెరికాకు వంతపాడటం కాక, సొంత గొంతుక వినిపిస్తేనే మనుగడ ఉంటుందని తెలుసుకోవాలి.

## సోషల్ మీడియాను దూరం చేస్తే.. మనోళ్లూ జాంబీలవుతారేమో?



నేపాల్‌లో లక్షలాది మంది యువత రోడ్లపైకి వచ్చి గత కొన్ని రోజులుగా చేస్తున్న హింసాత్మక నిరసనలు, కాల్పుల్లో డజన్ల సంఖ్యలో యువత మరణాలు, వందలాది మంది గాయాలపాలవడం వంటివి ఒక విభిన్నమైన కొత్త కోణాన్ని ప్రపంచం ముందు ప్రదర్శిస్తున్నాయి. నేపాల్ యువత ఇప్పుడు ప్రాథమికంగా విద్య, ఉద్యోగాలపై కొట్లాడలేదు. కూడు, గూడు, నీడ వంటి ప్రాణాధార సమస్యపై తిరగబడలేదు. తన జీవన పరిస్థితుల్లో మార్పుల కోసం నిరసన తెలుపలేదు. దేశవ్యాప్తంగా ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి 26 యాప్‌ల పై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించింది. ఇంకేం.. ఏ ఇతర సమస్యల పైన పెద్దగా వీధుల్లోకి రాని నేపాల్ యువత ఒక్కసారిగా భారీ ఎత్తున వీధుల్లోకి వచ్చేశారు.

### గ్రూప్-1 మెయిన్స్ పేపర్లను రీవాల్యుయేషన్ చేస్తారా.. పరీక్ష పెడతారా?

నేపాల్‌లో యువత విషయానికి వస్తే నిరుద్యోగం 19.2 శాతం ఉంది. తలసరి ఆదాయం కేవలం 1,300 డాలర్లతో పేదరికం తాండవిస్తోంది. వర్గపరమైన అసమానతలు దేశంలో ఒకవైపు కనాకష్టమైన జీవితాన్ని, మరొకవైపు హద్దుల్లేని విలాస జీవితాన్ని సృష్టిస్తున్నాయి. వ్యవస్థపై ప్రజల అసంతృప్తి ఏవిధంగా విస్ఫోటనం చెందుతుందో ఒక పట్టాన అర్థం కాని పరిణామాలు ప్రపంచమంతటా అలుముకుంటున్నాయి.

### కో-లివింగ్‌తో సంస్కృతికి చేటా..? వీధుల్లో మొబైల్ విప్లవాలకు నాంది..

నేపాల్ నుంచి ప్రస్తుతం ఫ్రాన్స్ వరకు చెలరేగిన ప్రజాందోళనలు ఒకటే విషయాన్ని చెబుతున్నాయి. తిరుగుబాట్లను ఎవరు ప్రేరేపిస్తున్నారనేది? ఇది చర్చనీయాంశమే కానీ ప్రజా అసమ్మతి కట్టు తప్పుతోందన్నదే ఆ వాస్తవం. అయినా అక్కడి యువత ఈ అసమానతలను వేటినీ పెద్దగా పట్టించుకోలేదు. చేతి వేళ్లలో ప్రపంచాన్ని చూపించడం మాత్రమే కాదు. తమ సమస్యలను ఫ్రీగా పంచుకునే అవకాశాలను అందిస్తున్న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు తమకు అందుబాటులో లేకుండా మొత్తంగా బ్యాన్ విధించడంతో ఆగ్రహోదగ్రులై వీధుల్లోకి వచ్చేసింది యువత. ఈ పరిణామం యావత్ ప్రపంచానికి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ప్రజలకు ఏవి అందివ్వకపోయినా ఫర్వాలేదు. సోషల్ మీడియాను దూరం చేస్తే వీధుల్లో విప్లవాలు చెలరేగిపోతాయి అనే హెచ్చరికే ఇది.

### గ్రూప్ -2 ఫలితాలు ప్రకటించరా? అన్నింటికీ కుట్ర సిద్ధాంతమేనా..?

నేపాల్‌లో జరిగిన ఆకస్మిక పరిణామాలపై రకరకాలుగా వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా కుట్ర దీనికి కారణం అని కొందరు.. చైనా ఉచ్చులోకి పోయినందుకే శ్రీలంక మొదలుకుని పాక్, బంగ్లాదేశ్, నేపాల్ వరకు అన్ని దేశాలు రాజకీయ అస్థిరత్వానికి లోనై ప్రభుత్వాలే కూలిపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని కొందరు విశ్లేషిస్తున్నారు. నిజానికి బయట దేశాల కుట్రల మాటేమో కానీ గ్లోబలైజేషన్ మాయలో పడి ఆ ఊబిలోంచి బయటపడలేక గిలిగిల్లాడే ప్రతి దేశం సొంత ప్రజలకు ద్రోహం తలపెడుతూనే ఉంది. ప్రభుత్వ విధానాలు నేరుగా తమ జీవితాలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలోనే దక్షిణాసియా దేశాల ప్రజలు తిరగబడుతున్నారు. తమ విధానాలను తీవ్రంగా విమర్శిస్తున్నారంటూ భావ వ్యక్తీకరణ సాధనాలను కూడా అడ్డుకుంటున్న దాని పరిణామాలే ప్రస్తుతం నేపాల్ ఘటనకు కారణం.

### సీఆర్పీలను రెగ్యులరైజ్ చేయాలి! భావ వ్యక్తీకరణకు అడ్డు చెబితే..

రేపు రేపు మన దేశంలోనూ ఇలాంటి ఉత్పాతాలు రావని చెప్పడానికి లేదు. ప్రజా వ్యతిరేకత ఏ రూపంలో సాగినా సరే అది ప్రభుత్వాలను కుప్పకూల్చేస్తోందన్నది ఆయా పాలక వర్గాలు మరవకూడదు. సంక్షేమ పథకాలను ఇచ్చినా, అమలు చేసినా, కోత విధించినా పట్టించుకోని యువత ఇప్పుడు తమ మొబైల్‌పై ప్రభుత్వాలు చేయి వేస్తే సహించమని తేల్చి చెబుతోంది. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న వేళ.. నేపాల్ ఘటన పరిమితార్థంలో అయినా సరే.. సరికొత్త ప్రజా విప్లవం అనే చెప్పాలి. ఇకపై సోషల్ మీడియాపై, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై దాడి చేయడం, బ్యాన్ చేయడం వంటి దుస్సాహసిక ప్రయత్నాలకు తలపడే ఏ ప్రభుత్వమైనా ఒకసారి నేపాల్ కేసి చూస్తే బాగుంటుంది.

### ఇక్కడా జరగవని గ్యారెంటీ లేదు..

మన దేశం చుట్టూ ఇలాంటి అస్థిర పరిస్థితులు ఉన్నా బలమైన నాయకత్వంలో దేశం ఉంది కాబట్టే ఇక్కడ ఏమీ అలాంటివి జరగవు అనే వాదనలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఆర్థిక పునాదులు ఇతర దేశాలతో పోలిస్తే బలంగా ఉండటం. పారిశ్రామిక, వస్తుసేవల, వ్యవసాయ ఉత్పత్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా దశాబ్దాలుగా సజావుగా సాగుతుండటం మినహాయిస్తే ఇతర దేశాల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలూ మన దేశంలోనూ ఉన్నాయి. పరిస్థితులు ఏమాత్రం వికటించినా జన విస్ఫోటనం మన దేశంలోనూ జరగబోదని చెప్పలేం. అదే సమయంలో నేపాల్ పరిణామాలను విప్లవాత్మక తిరుగుబాటు అని సూత్రీకరించడం కష్టం. అక్కడి పాలక వ్యవస్థను కూకటి వేళ్లతో సహా పెకిలించి వేయాలని ఎవరూ కోరడం లేదు. అధికారిక చట్టాల్లో మౌలిక మార్పును వారు కోరుకుంటున్నారు. తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడటం, సైన్యం చెప్పినట్లు త్వరలో ఎన్నికలు జరగటం సాధ్యపడినప్పుడు ప్రజల అశాంతి తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని గ్రహించాలి.

### రోడ్లపై జాంబీలు తిరిగినట్టే..

మన చుట్టూ ఉన్న పొరుగు దేశాల్లో ఆర్థిక సంక్షోభం చుట్టుముట్టి ప్రభుత్వాలకు ప్రభుత్వాలే వరుసగా కూలిపోతుంటే 11 సంవత్సరాలుగా కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం స్థిరంగా, సుస్థిరంగా నిలబడి ప్రపంచం ముందు తన సత్తా చాటుతోందంటా కొందరు పొగుడుతున్నారు. కానీ వీళ్లు మర్చిపోతున్నదేమిటంటే ఒక సంవత్సరం ఆర్థిక పరిస్థితులు ఏ కారణం వల్ల అయినా తలకిందులైపోతే, ప్రజల కనీస అవసరాలను పూర్తిగా గాలికొదిలేసే పరిస్థితి సంభవిస్తే ఇండియా కూడా పైన పేర్కొన్న దేశాల సరసన నిలబడటం ఖాయం. సోషల్ మీడియాను బ్యాన్ చేశారన్న కసితో తాజాగా నేపాల్ యువత జాంబీల్లాగా వీధుల్లోకి వచ్చి కనిపించిన దాన్నల్లా ధ్వంసం చేస్తున్నారు. పరిస్థితులు విషమిస్తే ఇండియా రోడ్లపై కూడా ఇలాంటి జాంబీలు మొబైల్స్ పట్టుకుని తిరగడం ఖాయం.

## బడుగు రైతులకు ఏదీ భరోసా?



ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం చరిత్రలో బాగుపడిన దాఖలాలు లేవు. ఎండనకా, వాననకా ఆరుగాలం పొలంలో కష్టపడే తెలంగాణ రైతన్న ఇవాళ ఎక్కడున్నాడు? యూరియా కోసం రోడ్లపై ఆధార్ కార్డు పట్టుకొని ఆగమాగమవుతున్నాడు. యూరియా కొరత వ్యవసాయరంగ సంక్షోభానికి కారణమవుతున్నది. యూరియా లేని పంట ఏమొస్తుంది? పంటలేని రైతు ఏమవుతాడు? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వ యంత్రాంగం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నది. రైతుల జీవితాల్లో మార్పు తెస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలకులు తెచ్చిన మార్పు అందరినీ ఏమార్చడమే. ఈ ఖరీఫ్ సీజన్‌కు అనుకూలంగా విత్తనాలు వేయడమే కాదు, పంట ఎదుగుదల కీలక దశలో ఉంది. పత్తి పూత దశలోకి, వరి పొట్ట దశలోకి వచ్చింది. ఈ సమయంలో యూరియా అందకపోవడం రైతులను తీవ్ర ఆందోళనలకు గురిచేస్తున్నది. యూరియా బస్తాల కోసం రైతులు క్యూలో నిలబడి చేతిలో ఆధార్, పాస్‌బుక్కులు పట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఇన్ని రోజులు గడుస్తున్నా ఎక్కడా యూరియా బస్తా దొరకడం లేదు. అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ఇదెక్కడి ప్రజా పాలన? రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్, ఇతర విపక్షాలు యూరియా కొరత, వరద ప్రభావం వంటి పలు ప్రజా సమస్యలపై చర్చకు ప్రయత్నించగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తిరస్కరించింది. ఈ చర్య రాష్ట్రంలోని రైతులందరినీ ఆవేదనలోకి నెట్టింది. బురద జల్లే రాజకీయాలు మినహా రైతుల సమస్యలను తీర్చాలన్న ఆసక్తి కాంగ్రెస్ పార్టీకి కానీ, ఈ ప్రభుత్వానికి కానీ లేదు. అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయనివ్వకుండా సభను అర్ధాంతరంగా ముగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. అటు యూరియా కోటాను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైతే, రాష్ట్ర ప్రభుత్వం సరఫరా, పంపిణీ, మానిటరింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఫలితంగా రైతుకు యూరియా బస్తా దొరకడం గగనమైపోయింది. డీలర్లు, దళారుల బేరసారాలకు హద్దుల్లేకుండా పోయాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్య కాంగ్రెస్ పాలనలో రైతులు క్యూలో చెప్పులు, పాస్‌బుక్కులు పెట్టి యూరియా కోసం రోజుల కొద్దీ వేచి చూసిన దుస్థితి మళ్లీ వచ్చింది. తెలంగాణలోని 17 మంది లోక్‌సభ సభ్యుల్లో 8 మంది పార్లమెంట్ సభ్యులు బీజేపీకి, 8 మంది పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రైతులు ఇబ్బంది పడుతున్నా యూరియా సమస్యపై ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో గళం విప్పలేదు. పామాయిల్‌పై కేంద్రం దిగుమతి సుంకం తగ్గించడం, పత్తిపై సుంకం ఎత్తివేయడం దేశీయ రైతులకు నష్టాలు కలిగిస్తున్నా, ఒక్క ఎంపీ కూడా స్పందించకపోవడం దురదృష్టకరం. రైతు డిక్లరేషన్, రుణమాఫీ, భరోసా, బోనస్ అన్న మాటలన్నీ ఇప్పుడు బోగస్‌గానే మిగిలిపోయాయి. రైతన్నకు ఇపుడు కావాల్సింది యూరియా, పండించిన పంటకు కనీస మద్దతు ధర, పంట నష్టపోతే పరిహారం. కానీ ఇవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయి. రైతన్నకు ప్రభుత్వమే అండగా ఉండాలి. కానీ, ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ మౌనం రెండూ కలిసి రైతన్నను కష్టాల కడలిలోకి నెట్టివేస్తున్నాయి. యూరియా కొరతను తీర్చే విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతన్న ఆగ్రహం ఉద్యమంలా మారక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడానికి చర్యలు తీసుకోవాలి. రైతు సమస్యలు, యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చ నిర్వహించాలి. అంతేకాదు, రేవంత్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు ముగింపు పలికి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉన్నది.

# ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభాగం అధ్యక్షులుగా

**దేవతి భగవన్నారాయణ ని నియమించడం జరిగింది...!**



అక్షర విజేత మంగళగిరి...! : మంగళగిరి కి చెందిన ప్రముఖ వ్యాపార,ఆధ్యాత్మికవేత్త, సేవాతత్పరుడు, స్నేహ పక్షపాతి,అందరివాడు దేవతి భగవన్నారాయణని నియమించడం,జరిగింది.గౌరవనీయులు ఆర్యవైశ్య జాతిపిత టీజీ వెంకటేష్ ఆశీస్సులతో ,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తంగుటూరి రామకృష్ణ చేతులమీదుగా, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ,ముఖ్య కార్యాలయం మద్రాస్ లో ఈరోజు ఉదయం నియమించడం జరిగింది.ఈ సందర్భంగా కన్వీనర్ ఎల్లూరు లక్ష్మయ్య ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎల్లూరు సుధాకర్ దేవతి భగవన్నారాయణని అభినందించారు.

## జోనల్ కార్యవర్గ సమావేశం మరియు సన్మాన కార్యక్రమం




అక్షర విజేత చిలకలూరిపేట నియోజకవర్గం : చిలకలూరిపేట జోనల్ వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ నమస్కారం సెప్టెంబర్ 13.2025 (శనివారం )వ తేదీన నిర్వహించదలచిన జోనల్ కార్యవర్గ సమావేశం మరియు సన్మాన కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణపవరం నందు జరుగును కావున జోనల్ వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ ఉదయం10 గంటలకు జడ్.పి.హెచ్.ఎస్ గణపవరం పాఠశాల యందు హాజరు కాగలరు. మధ్యాహ్నంలంచ్ ఏర్పాటు చేయడమైనది జోనల్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ షేక్ ఖాసిం బుడే ట్రెజరర్ మేరీ సౌరీలు

## ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా మేడిశెట్టి సూర్య కిరణ్ కు ఇవ్వాలి





అక్షర విజేత: ప్రత్తిపాడు ప్రతినిధి :ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జిగా,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్య కిరణ్(బాబీ)కుబాధ్యతలు అప్పగించాలని ప్రత్తిపాడు శ్రీ పాదాలమ్మ ఆలయం వద్ద ఏలేశ్వరం జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు పొట్టా సత్యనారాయణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ మాగాపు వీరబాబు ఆధ్వర్యంలో శుక్రవారం 108 కొబ్బరికాయలు కొట్టి, వృద్ధులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పొట్ట సత్యనారాయణ,మాగాపు వీరబాబులు మీడియాతో మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పదవి బాధ్యతలను మేడిశెట్టి సూర్యకిరణ్ కు అప్పగించాలని వారు అన్నారు.సూర్య కిరణ్ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలోనే కొనసాగుతూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని,జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా గుర్తించి సూర్యకిరణ్ కు ప్రతిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ బాధ్యతలను ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు కానూరి బ్రహ్మానందం,ఎర్ర అప్పారావు,ముమ్మా గోవిందు,కోలా బుజ్జి,ఆర్ వీరబాబు, శ్రీను,కోరుకొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు




అక్షర విజేత మెంటాడ: మండలంలోని ఇద్దన వలస విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు 'మేము'అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశం డి ఈ రఘు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామాల్లో లో వోల్టేజ్, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే సమస్యలపై చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యుత్ అధికారులు, నాయకులు పాల్గొన్నారు

## ఏలేరు జలాశయంలో చేప పిల్లల విడుదల చేసిన ఎమ్మెల్యే సత్య ప్రభ, కలెక్టర్ సగిలి సన్మోహన్




అక్షర విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి: ఏలేరు జలాశయంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి 10 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ చేప పిల్లలు విడుదల ద్వారా స్థానిక మత్స్యకారులకు జీవనోపాధిని బలోపేతం చేయడం, వారికి స్థిరమైన ఆదాయ మార్గం అందించడం వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవడం జరుగుతుందన్నారు. జలాశయంలో చేప వల్ల పెంపకం ద్వారా ఏలూరు పరిసర గ్రామాలలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, కుటుంబాల ఆర్థిక స్వాలంబనకు దోహాలు పడతాయన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి వారి ఆర్థిక అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు,స్థానిక కూటమి నాయకులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహన మిత్ర పథకం.. కూటమి ప్రభుత్వ వరం

**ఆటోవాలాకు దసరా పండగే**

**జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి**




అక్షర విజేత చిలకలూరిపేట : రాష్ట్రంలోని ప్రతి వర్గం సంతృప్తిని కాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ సమిష్టి పోరాటంతో వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తున్నదని వెల్లడించారు. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నదని పేర్కొన్నారు. స్త్రీశక్తి ఉచిత బస్సు పథకం అమలుతో మహిళా ప్రయాణికుల సంఖ్య తగ్గి ఆదాయం కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర కింద సాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షనీయమన్నారు. వీరికి దసరాకు రూ.15 వేల చొప్పున అందిస్తామని ప్రకటించటం అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్న విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు.

**వాహనమిత్ర పథకం.. కూటమి ప్రభుత్వ వరం...**

సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని స్త్రీ శక్తి పేరిట గత నెల 15న కూటమి ప్రభుత్వం ప్రారంభించిందని బాలాజి గుర్తు చేశారు. ఈ పథకం వల్ల తమకు ఆదాయం తగ్గుతుందని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందారని, అప్పట్లోనే కూటమి ప్రభుత్వం వీరికి భరోసాగా నిలుస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. మాట ఇస్తే అమలు చేసే ప్రభుత్వంగా వారికి రూ.15 వేల వంతున దసరా కానుకగా అందిస్తామని బుధవారం అనంతపురంలో ప్రకటించారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద రూ.పదివేలే ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఆ మొత్తాన్ని రూ.15 వేలకు పెంచడంతో ఆటోవాలాలు సంబరపడుతున్నారని వెల్లడించారు. నిర్వీర్య మైన వ్యవస్థలను సరిదిద్ది మాట ఇచ్చినట్టు అన్ని పథకాలు అమలు చేస్తూ... అకుంఠిత దీక్షతో రాష్ట్రం కోసం పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.

# సర్వకాల సర్వావస్థల్లో ప్రజల సంతోషం... రక్షణే తనకు ముఖ్యమని లోకేశ్ నిరూపించారు : ప్రత్తిపాటి



అక్షర విజేత చిలకలూరిపేట : ప్రజలు ఏమైపోతే మాకేమీ..రాష్ట్రం ఎటుపోతే తమకేమీ అనుకున్న గత పాలకులు.. ప్రజలతోనే తాము.. వారికోసమే మేము అంటున్న టీడీపీ నాయకత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలి : ప్రత్తిపాటి "నేపాల్ హింసాకాండలో చిక్కుకున్న తెలుగువారిని కాపాడటంలో యువనేత, మంత్రి నారాలోకేశ్ చూపిన చొరవ, ముందుచూపుతో ఆయన వ్యవహరించిన తీరు నిజమైన నాయకత్వ లక్షణానికి ప్రతీక అని చెప్పాలి. ఒకవైపు రాష్ట్రప్రజలంతా కూటమి ప్రభుత్వం అమలుచేసిన సూపర్ -6 పథకాల సంతోషంలో ఉండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు అనంతపురం విజయోత్సవసభలో తలమునకలై ఉన్నవేళ, మంత్రి నారాలోకేశ్ తన ధర్మాన్ని నిర్వర్తించడంలో కృతకృత్యులయ్యారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా తెలుగుప్రజల సంతోషం..సంక్షేమంతో పాటు, వారి రక్షణ, యోగక్షేమాలే తమకు ముఖ్యమని నిరూపించుకుంది తెలుగుదేశం నాయకత్వం. గతంలో చంద్రబాబు ఉత్తరాఖండ్ లో చిక్కుకున్న తెలుగువారిని రాష్ట్రానికి తరలించేవరకు నిద్రాహారాలు లేకుండా పనిచేశారు. ఆయన మార్గదర్శకత్వంలో అటుపార్టీని, ఇటు ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న లోకేశ్, పనితీరు, పట్టుదలలో తండ్రికి తీసిపోనని నిరూపించుకున్నారు. వివిధ కారణాలతో నేపాల్ వెళ్లి, అక్కడ తలెత్తిన ప్రజాఉద్యమం హింసాత్మకంగా మారిన తరుణంలో ఎటూరాలేక చిక్కుకుపోయి, ప్రాణభయంతో అల్లాడుతున్న200లకు పైగా తెలుగుప్రజలతో నేరుగా మాట్లాడి, వారికి ధైర్యాన్నిచ్చారు లోకేశ్. 10వ తేదీ ఉదయం నుంచి 11వ తేదీ రాత్రి వరకు అటు కేంద్రప్రభుత్వం, ఇటు నేపాల్ లోని భారతీయ రాయబార కార్యాలయం ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతూ, సహచర మంత్రులతో కలిసి తెలుగుప్రజల్ని సురక్షితంగా స్వస్థలాలకు తరలించడంలో లోకేశ్ నిజంగా విజయం సాధించారు. తన ముందుచూపు, ఆలోచనలు, పనితీరు, నాయకత్వ పటిమలో తండ్రికి తగ్గ తనయుడిగా భావి పాలకుడిగా లోకేశ్ రాష్ట్రప్రజల మనసులు గెలిచారు... గెలుస్తూనే ఉంటారు. ప్రజలు ఏమైపోతే మా కేమీ.. ప్రాజెక్ట్ గేట్లు తెగిపోయి కొట్టుకుపోతే మాకేమీ..కల్తీసారా, కల్తీ మద్యానికి బలైతే తమదేం పోయింది..తాము మాత్రం ప్యాలెస్ లు దాటి బయటకు రాము అన్న గత పాలకులకు, ప్రజల రక్షణ కోసం సర్వకాల, సర్వావస్థల్లో అండగా ఉండే టీడీపీనాయకత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలి. ప్రజలకోసం..ప్రజలకొరకు.. ప్రజలచేత... నిత్యం ప్రజలతోనే అనే నాయకులే తమకు కావాలి..వారినే గెలిపిస్తామనే గట్టి నమ్మకంతో ఉండాలి. అప్పుడే ఆంధ్ర రాష్ట్రం ప్రగతికి చిరునామాగా,... 5 కోట్ల ప్రజానీకం ప్రశాంతంగా పదికాలాల పాటు సంతోషంగా ఉంటారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలిపారు.

# సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్15న రాష్ట్రా లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి



అక్షర విజేత జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మిత్రులారా తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల్లో భవన నిర్మాణం కార్మికులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం బిల్డింగ్ వర్కర్స్ హెల్పర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం ముట్టడించాలని ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది లేబర్ కమిషనర్ ఆఫీస్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో అన్ని జిల్లాల నుండి హాజరుకావాలని ఏలూరు జిల్లా భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు కోరారు రాష్ట్రంలో 25 లక్షల పైగా భవన నిర్మాణ కార్మికులకు నిర్మాణ రంగంలో ఉపాధి పొందుతూ 18 లక్షల పైగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో తమ పేర్లు నమోదు చేసుకున్నారు అనేక రాష్ట్రాల్లో భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి మన రాష్ట్రంలో కూడా ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు నుంచి వివిధ సంక్షేమ పథకాలు బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలయ్యాయి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా అనేక సంవత్సరాలు పాటు సంక్షే మా పథకాలు అమలు జరిపారు వైఎస్ఆర్సిపి అధికారంలో ఉండగా రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలు ఆపేస్తూ మేము 12 14 జారీ చేసింది రాష్ట్ర బిల్డింగ్ వెల్ఫేర్ బోర్డులో వేలకోట్ల రూపాయలు కార్మిక సంక్షేమ నిధులు ఉన్న వైసీపీ తీసుకున్న నిర్ణయం ఫలితంగా సంక్షేమ పథకాలు ఆగిపోయాయి దేశంలోని అన్ని ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఈ కాలంలో అనేక కొత్త సంక్షేమ పథకాల అమలవుతున్నాయి ఉదాహరణకు కర్ణాటక రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోని చదువుకున్న పిల్లలకు కాలర్ షిప్పులు అమలు చేస్తున్నారు తమిళనాడు రాష్ట్రంలో 2025 సంవత్సరం జూలై నుండి ప్రమాదవశాత్తు చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు 10 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లిస్తున్నారు హర్యానా రాష్ట్రంలో భవన నిర్మాణ కుటుంబాల్లోని మహిళలకు ఆర్టికల్స్ స్వాలంబన సాధించే దిశగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నారు దేశంలోని చాలా రాష్ట్రాల్లో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డులో మన రాష్ట్రం కన్నా తక్కువ నిధులు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు మన రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అనేక రూపాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహించాం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎన్నికల హామీని అమలు చేయాలని ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేని సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో వేలాదిగా భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి మదర్ తెరిసా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పల్లంటి రాంబాబు షేక్ అమీర్ భాష షేక్ మస్తాన్ జూపూడి రమేష్ భవన నిర్మాణ కార్మికులు కలిసి ములగలంపల్లి గ్రామం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు విజయవాడ వెళ్లాలని కరపత్రాలు పంపిణీ చేశారు

# వరి పొలంలో ఆశించే ఎండాకు తెగులు పై రైతులకు అవగాహన.

**జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె ఫణి కుమార్ .**



అక్షర విజేత / బుట్టాయగూడెం: ఏలూరు జిల్లా ఏరువాక కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కె ఫణి కుమార్ గూటాల, కొత్త పట్టిసీమ రైతులకు వరి పొలంలో ఆశించే ఎండాకు తెగులు, ఉల్లికోడు, ఆకు నల్లి పై రైతులకు అవగాహన కల్పించడం జరిగినది.ఎండాకు తెగులు నత్రజని ఎరువులు అధికంగా వాడుట వల్ల , వాతావరణ పరిస్థితులను బట్టి ఆశించడం జరుగుతుంది. ముఖ్యంగా నత్రజని ఎరువులు వాడకాన్ని దఫ దఫాలుగా తక్కువ మోతాదులో వాడటం మరియు పోటాష్ ఎరువులను అధిక మోతాదులో వాడటం వలన ఈ ఎండాకు తెగులు కొంతవరకు అరికట్టవచ్చు. పొలాల్లో లో ఉన్న మురికి నీటిని ఎప్పటికప్పుడు తీస్తూ కాలువలో ఉన్న నీరుని ఎప్పటికప్పుడు చేల్లో పెట్టుకుంటూ ఉండటం వలన అరికట్టవచ్చు. ఎండాకు తెగులు ఆశించిన పొలాల్లో కాప్రాక్సీ క్లోరైడ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి మరియు ప్లాంటు మైసనోగ్రామ్ లీడర్ నీటికి కలిపి చేనంతా తడిచే విధంగా పిచికారి చేయవలెను. ఉల్లి కోడు ఒక వరి దుబ్బుకు రెండు కన్నా ఎక్కువగా ఉల్లికోడు ఉన్నట్లయితే నివారణ చర్యలు చేపట్టుకొనవలెను. ఫెప్రో నిల్ 2ఎమ్మెల్ ఒక లీటర్ నీటికి లేదా క్లోరి ఫైరిపాస్ 2.5 ఎమ్మెల్ 1 లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలెను. ముదురునారు నాటడం వల్ల ఈ ఉల్లికోడు ఎక్కువగా ఆశించే అవకాశం ఉన్నది.ఆకునల్లి చేను ఎర్రబడటం మరియు ఆకులు పసుపు రంగుగా మారిన సమయంలో ఆకు నల్లి ఆశించినట్టుగా రైతులు గుర్తించవలెను. దీని నివారణకు నీటిలో కరిగే గంధకం మూడు గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా డైకో ఫాలో ఐదు ఎమ్మెల్ ఒక లీటర్ నీటికి చొప్పున పిచికారి చేయవలెను.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రాంబాబు,వీఆర్వో వినయ్, గూటాల పంచాయతీ కార్యదర్శి టి. విజయ కుమారి,గూటాల, కొత్తపట్టి సీమ రైతులు మరియు గ్రామ వ్యవసాయ సిబ్బంది మౌనిక,కృష్ణ పాల్గొన్నారు.

## ఆయుధ డిపో నిర్మిస్తే ఊరుకునేది లేదు - తెల్లం దుర్గారావు



అక్షర విజేత జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ ఆయుధ డిపో నిర్మాణ విషయం పై ఈరోజు ఏలూరు జిల్లా కలెక్టర్ సమీక్ష మందిరంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ యాదవ్ డిపో విషయంపై మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు. స్థానిక గిరిజనులు మాకు ఇక్కడ ఆయుధ డిపో ఏర్పాటు చెయ్యవద్దంటూ గ్రామసభలను అడ్డుకున్న మరల ఈ విషయం తెరపైకి తేవడం కేవలం గిరిజనులకు అన్యాయం చేయడమే అంటూ అన్నారు. ఈ ఆయుధ కర్మాగారం నిర్మిస్తే గిరిజనులు స్థానిక సాంప్రదాయం,సంస్కృతి దూరమవుతామని అన్నారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తగ్గకపోతే కలిసివచ్చే ప్రజా సంఘాలు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు, మరియు ఇతర పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమని అన్నారు. ఏలూరు ఎంపీ మాట్లాడుతూ డిపో ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు భారీ ఉద్యోగాలు వస్తాయి అనడం అవన్నీ అవాస్తవమని అన్నారు. పోలవరం నిర్మించే ముందు ఇదే మాట అప్పటి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఇవే మాటలు చెప్పి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేశారు.వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుధ డిపో నిర్మాణ పనులు నిలిపి వేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఉద్యమ బాట పట్టడానికి సిద్ధమంటూ ఆయన అన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**సిఐటియు నాయకులు హెచ్. జయరాజ్ డిమాండ్**



అక్షర విజేత మంత్రాలయం : మంత్రాలయం గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రాలయం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నాయకులు జయరాజు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు అన్నారు పంచాయతీ కార్మికులను తక్షణమే ఆదుకోవాలని వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని అట్లాగే పిఎఫ్ ఈఎస్ఐ భీమా సౌకర్యాలు కల్పించాలని జీవో ఎంఎస్ నెంబర్ 132. 180. 142 జీవోలను అమలు చేయాలని అదేవిధంగా టెండర్ విధానాన్ని రద్దు చేయాలని టైం స్కేల్ అమలు చేయాలని గ్రీన్ నంబర్స్ జీతాలు వెంటనే చెల్లించాలని అట్లాగే వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో ఆఫీస్ నందు సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్లా రహిమాన్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది మంత్రాలయం గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఉపేంద్ర రెడ్డి కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పంచాయతీ కార్మికులు ఎం ప్రకాశం ప్రసంగి రాజు ఏజ్ కేలు కృప భీమేష్రాయెల్ గ్రీజన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటనందూరు వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు కృష్ణ....



అక్షర విజేత కోటనందూరు: కోటనందూరు వైసిపి సర్పంచ్ అభ్యర్థిగా కొరుప్రోలు నాగ గిరి గోవర్ధన రావు (కృష్ణ) ను అధిష్టానం నిర్ణయించింది. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం కోటనందూరులో మండల వైసీపీ కన్వీనర్ చింతకాయల చిన్నబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లగుడు శ్రీనివాస్, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి లాలం బాబ్జి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ మంత్రి జిల్లా వైసీపీ అధ్యక్షుడు త్వరలో జరగబోయే పంచాయితీ ఎన్నికల దృష్ట్యా ముందస్తుగా కృష్ణను ఎంపిక చేసినట్లు చేశారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అనుసరడు గా మంచి గుర్తింపు ఉన్నదని, కోటనందూరు గ్రామ ప్రజలకు సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేసేవాడిని, ప్రజల కష్టసుఖాలలో నిత్యం పాల్గొనేవాడిని తెలియజేశారు. ఇతని సేవలను గుర్తించిన అధిష్టానం పేరు ఖరారు చేసింది. ప్రస్తుతం ఇతని భార్య మండల వైస్ ఎంపీపీ గా కొనసాగుతున్నారు. త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో అందరూ సమిష్టిగా పనిచేసి గెలిపించాలని తెలియజేశారు. కృష్ణ ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ అధిష్టానం నన్ను గుర్తించి నాకు ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, మండల వైసీపీ నాయకులకు, స్థానిక నాయకులు గరిసింగు దొరబాబు, వెలగా వెంకటకృష్ణాజి లకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ నా గెలుపుకి అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వేముల రాజబాబు, గరిసింగు దొరబాబు, వెలగా వెంకటకృష్ణాజి, నల్లమిల్లి గోవిందు, సుర్ల రాజు, జిగిటాల వీరబాబు, జిగిటాల కోట సత్తిబాబు, తోలెం విజయ్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికులకు జనసేన క్రియాశీల సభ్యత్వం చాలా కీలకం

**జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి**

**ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల హామీ పత్రాల పంపిణీ**



అక్షర విజేత,పాయకరావుపేట :జన సైనికులకు జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం చాలా కీలకమని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి అన్నారు.ఇటీవలప్రమాదవశాత్తు మృతి చెందిన మండలంలో గుంటపల్లి గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియశీలక సభ్యుడు సుంకర తరుణ్ కుమార్, అరట్లకోట గ్రామానికి చెందిన గంగిరెడ్ల వెంకట అప్పారావు బాధిత కుటుంబాలనుకేంద్ర జనసేన పార్టీ కార్యాలయ ప్రతినిధులు, నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆపార్టీశ్రేణులతో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయనప్రమాదవశాత్తు మృతి చెందిన క్రియాశీల సభ్యుల బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చొప్పునరాష్ట్ర జన సేన అధినేతపవన్ కళ్యాణ్ పంపించిన హామీ పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి మాట్లాడుతూ జన సైనికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు కల్పించిన ప్రమాద భీమా సౌకర్యం జనసైనికుల కుటుంబాలకు ఓ ఆర్థిక భరోసాగా ఉపకరిస్తుందన్నారు. త్వరలో బాధిత కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలకు 5 లక్షల రూపాయల చొప్పున జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు గెడ్డం చైతన్య,మండల అధ్యక్షులు యగదాసు నానాజీ,పట్టణ శాఖ అధ్యక్షులు ఆచంట దొర,ఆపార్టీ నాయకులునారపురెడ్డి పద్మావతి,మహాలక్ష్మీ, తుమ్మల గణేష్,వినోద్ రాయల్స్,సుంకర భూషణం సహా ఆ పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## కాకరాపల్లి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో నవరాత్రులకు అంకురార్పణ...







అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవములకు ఈరోజు అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు అంకురార్పణ జరిగినది. వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయ నిర్వహకులు వాసం నాగేశ్వరావు పద్మ దంపతులు, గ్రామ మహిళలు ప్రత్యేక పూజలు అనంతరము రాట ను ప్రతిష్టించి పచ్చని పందిరి వేశారు. ఈనెల 22వ తేదీ నుండి దేవీ నవరాత్రులు ప్రారంభం సందర్భంగా మొదటిరోజు కలశ ఊరేగింపు అనంతరం అమ్మవారిని ప్రతిష్టించి తొమ్మిది రోజులు పాటు ప్రత్యేక పూజలు కొనసాగుతాయని, మిరుమిట్లు గొలుపే లైటింగ్, బాణాసంచా కాల్పులు,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఇలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ మరియు గ్రామ ఉపసర్పంచ్ వాసం నాగేశ్వరరావు తెలియజేస్తూ, ఈ సంవత్సరం జరిగే నవరాత్రులకు ప్రజలు, భక్తులు, దాతలు సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# భావితరాల కోసమే విజన్

శరీరానికి పోషకాల లాగే సమాజానికి మంచి పాలసీలు అవసరం

ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అభివృద్ధి అన్‌స్టాపబుల్

వచ్చే మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా -

2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి

సాగునీటితో రాయలసీమలో కోస్తాను మించిన అభివృద్ధి

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు - ఏమాత్రం నష్టం లేదు

టెక్నాలజీతో ఇంటెన్సివ్ కేర్ కాదు.. ఇంటిదగ్గరే హెల్త్ కేర్

అమరావతిలో నిర్వహించిన వే 2 న్యూస్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



అక్షర విజేత మంగళగిరి: రాష్ట్ర అభివృద్ధి కోసం విజన్ కల్పన చేయటంతో పాటు దాన్ని సుసాధ్యం చేసే దిశగా పనిచేయాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. భవిష్యత్ తరాల కోసమే విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నామని.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇది తన బాధ్యత అని స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047 అమలు చేస్తుంటే రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ సిద్ధం చేసి అమలు చేస్తున్నామని వెల్లడించారు. శరీరానికి పోషకాలు ఎంత అవసరమో సమాజానికి మంచి పాలసీల అవసరం అంతే ఉందని సీఎం అన్నారు. వచ్చే 22 ఏళ్లలో మన రాష్ట్రం ఎక్కడ ఉండాలన్న అంశాన్ని నిర్దేశించేందుకే విజన్ రూపొందించి అమలు చేస్తున్నట్టు వివరించారు. అమరావతిలో శుక్రవారం వే 2 న్యూస్ కాంక్లేవ్‌కు హాజరైన ముఖ్యమంత్రి వేర్వేరు అంశాలపై అభిప్రాయాలను వ్యక్తీకరించారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ ఎలా ఉండబోతోందన్న అంశాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..."రాష్ట్రంలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం. 25 ఏళ్ల క్రితం భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్‌స్టాపబుల్‌గా మారింది. 2038 నాటికి భారత దేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నాను. ఈ ఏడాది..గతేడాది డబుల్ డిజిట్ గ్రోత్ సాధించగలిగాం. 2028-29 నాటికి రూ. 29,29,402 కోట్ల మేర జీఎస్డీపీ సాధించగలం. 2029-2034 నాటికి రూ. 57,21,610 కోట్ల జీఎస్డీపీ సాధించేలా ప్రణాళికలు రూపొందించాం. దీన్ని సాధించే బాధ్యత ఎన్డీఏ కూటమి తీసుకుంటుంది. 2028-29 నాటికి తలసరి ఆదాయాన్ని రూ.5,42,985 సాధిస్తాం. 2029-2034 నాటికి తలసరి ఆదాయం రూ.10.55 లక్షల కోట్లు సాధించగలం. ఇదేమీ అసాధ్యం కాదు...నిర్థిష్టమైన ఆలోచనతోనే ప్రణాళికలు వేశాం. దీనికి సంకల్పంతో పాటు మెగా డ్రీమ్స్ ఉండాలి. విజన్ 2020 సాకారం అయ్యాక కూడా విజన్ డాక్యుమెంట్లపై ఇంకా అనుమానాలు సరికాదు. భారత్ లాంటి దేశాల్లో సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం చేస్తున్నాం... అభివృద్ధికి అదే తరహాలో నిధులిస్తున్నాం. రాజకీయాలు అవసరమే కానీ...సమాజం గురించే ఆలోచించాలి. రాజకీయాలే ఆలోచించి ఉంటే హైదరాబాద్ అభివృద్ధి జరిగేది కాదు.. విద్యుత్ సంస్కరణలు వచ్చేవి కావు. సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలి. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నాను. ఇప్పుడు సంపద సృష్టిస్తున్నాం..పేదలకు అందిస్తున్నాం. ప్రజలందరికీ ప్రయోజనం కలిగేలా మంచి పబ్లిక్ పాలసీలు తీసుకువచ్చాం" అని ముఖ్యమంత్రి అన్నారు.



### మూడేళ్లలో అమరావతి ఇన్‌ఫ్రా పనులు-2027 డిసెంబర్‌కు పోలవరం పూర్తి

ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశ అభివృద్ధి అన్‌స్టాపబుల్ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల్లో సంక్షోభాలు వస్తున్నాయని.. నేపాల్, బంగ్లాదేశ్, ఫ్రాన్స్ ఇలా చాలా దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు చూస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. సుస్థిరతకు, నాయకత్వానికి మారుపేరు భారతదేశమేనని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా సంస్కరణలు ప్రారంభించి అన్ని ప్రాంతాలకు అభివృద్ధిని వికేంద్రీకరించామని అన్నారు. దీనిపై మాట్లాడుతూ.. "విశాఖ, అమరావతి, విజయవాడ, తిరుపతి వంటి నగరాల అభివృద్ధిపై దృష్టి పెడుతున్నాం. సేవల రంగం ద్వారా ఎక్కువ గ్రోత్ సాధించేలా చర్యలు చేపడుతున్నాం. అమరావతిలో ప్రారంభించిన ప్రతి పని రాబోయే మూడేళ్లల్లో పూర్తి అవుతుంది. రూ.50 వేల కోట్ల విలువైన మౌలిక వసతుల పనులు పూర్తి అవుతాయి. ప్రధాని చేతుల మీదుగా ఇవి ప్రారంభం అవుతాయి. 2019లో గెలిచి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి అయ్యేది. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల డయాఫ్రం వాల్ దెబ్బతింది. అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టి పెట్టాం. 2027 డిసెంబరు నాటికి పోలవరం పూర్తి చేస్తాం. కియా ఫ్యాక్టరీ కోసం గొల్లపల్లి రిజర్వాయరును ఒక్క ఏడాదిలో పూర్తి చేసి నీరిచ్చాం. హంద్రీ-నీవా ప్రాజెక్టు కాల్వల విస్తరణ పనులు కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి నీరు ఇచ్చాం." అని సీఎం అన్నారు.

### అమరావతి అభివృద్ధి అక్కడితో ఆగదు

"అమరావతిలో మొత్తం ప్రైవేట్ భూములే. హైటెక్ సిటి రాక ముందు హైదరాబాద్ లో ఎకరం రూ. 1 లక్ష ఉండేది...ఇప్పుడు రూ.100 కోట్లకు చేరింది. పరిశ్రమలు, రహదారుల లాంటి అభివృద్ధి జరిగితే భూమి విలువ పెరుగుతుంది. అమరావతి రైతుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదు. అమరావతి అభివృద్ధి నిరంతరం. అభివృద్ధిని కొంత మేరకే పరిమితం చేస్తే... అమరావతి ఓ చిన్న మున్సిపాల్టీగా మిగిలిపోతుంది. హైదరాబాద్ తరహాలో అమరావతి కూడా గుంటూరు-విజయవాడ-తెనాలి తదితర ప్రాంతాలు కలిసి మహానగరంగా రూపొందుతుంది. భూములిచ్చిన వారిని ఆదుకుంటాం. విస్తరణ విషయంలోనూ ఏ మాత్రం ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తాం. ఇప్పుడు ఉండే భూమి ఇప్పటికే సరిపోతుంది. భవిష్యత్ అవసరాల మేరకు రైతులతో మాట్లాడి అమరావతిని అభివృద్ధి చేస్తాం. అమరావతిలో 2026 జనవరికి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తుంది. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్‌కు అవసరమైన అనుబంధ సంస్థలు పెట్టుబడులతో ముందుకు వచ్చాయి. అలాగే జాతీయ, అంతర్జాతీయ ప్రముఖ విద్యా సంస్థలు కొన్ని ఉన్నాయి. మరికొన్ని రాబోతున్నాయి." అని ముఖ్యమంత్రి తెలిపారు.

### భూమి ఇస్తే మెడికల్ కాలేజీ కట్టినట్టేనా..?

మెడికల్ కళాశాలకు భూమి మాత్రమే ఇచ్చి నిర్మాణం పూర్తి అయినట్టుగా కొందరు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించిన సీఎం..పీపీపీ విధానంలో వీటిని నిర్మించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. కాలేజీలను ఎక్కడా ప్రైవేటుకు అప్పగించటం లేదని స్పష్టం చేశారు. ఇంజనీరింగ్ కాలేజీల విషయంలో నాడు నేను తీసుకున్న నిర్ణయాల వల్లే రైతు కూలీల పిల్లలు సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు అయ్యారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని..వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒకటికి వందసార్లు ఆలోచన చేసే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. సంజీవని ద్వారా సాంకేతికతతో అందరికీ ఆరోగ్యాన్ని అందించేలా ప్రాజెక్టును అమలు చేస్తున్నామని అన్నారు. త్వరలోనే రాష్ట్రమంతటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వైద్య చికిత్సలు ఇంటెన్సివ్ కేర్ లో కాకుండా ఇంటిదగ్గరే అందేలా సాంకేతికత తీసుకువస్తున్నామన్నారు. పోలవరం బనకచర్ల లింకుపై అడిగిన సీఎం ప్రశ్నకు సమాధానమిస్తూ .. గతంలో ట్యాంకర్లల్లో నీళ్లు తీసుకెళ్లాల్సిన పరిస్థితి రాయలసీమలో ఉండేదని.. ఇప్పుడు హంద్రీనీవాతో నీళ్లు ఇచ్చాక పరిస్థితి మారిందని అన్నారు. నీళ్లు ఇచ్చిన తర్వాత గోదావరి జిల్లాలతో పోలిస్తే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. ఉద్యాన పంటల వల్లే ఇది సాధ్యమైందన్నారు. కేవలం సముద్రంలో వృధాగా పోయే జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. అలాగే పీ4 ద్వారా పేదరికం లేని సమాజంతో పాటు ఆర్థిక అసమానతలు రూపుమాపేందుకే నిరంతరం శ్రమిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి - ట్రై కార్ చైర్మన్ బొరగం

**కృష్ణారావు పేట సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.**



అక్షర విజేత / బుట్టాయగూడెం: పోలవరం మండలం లోని కృష్ణారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ అధ్యక్షులు కొణతాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు సరైన చికిత్సలు చేయించుకోవాలన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని, అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల తాసిల్దార్ సాయిరాజు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం కృష్ణారావు పేట సొసైటీ ఆర్థిక సహాయంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 150 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించినారు. 133 మందికి ఉచితంగా కళ్ల జోళ్లు అందజేశారు. కొంత మంది రోగులను కంటి ఆపరేషన్స్‌కు ఎంపిక చేసి ఏలూరు ఆశ్రమ ఆసుపత్రికి పంపించడం జరుగుతుందని తెలిపారు. పేదలకు వైద్య సేవలు అందించిన కృష్ణారావుపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ సభ్యులను స్థానికులు మరియు ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, సొసైటీ సభ్యులు మిరియాల చంటి, ఎదురేసు వెంకట్రావు, మంగిన కొండ, కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు లో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని

**ఎమ్మిగనూరు శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయనాగేశ్వర్ రెడ్డి కి వినతి అందజేసిన**

**అంబేద్కర్ భవన నిర్మాణం మరియు దళిత బహుజన జేఏసీ నేతలు**



అక్షర విజేత ఎమ్మిగనూరు : అంబేద్కర్ భవన నిర్మాణం మరియు దళిత బహుజన సంఘ నాయకుల ఆధ్వర్యంలో వంద మందితో కలిపి స్థానిక పెద్ద పార్క్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ర్యాలీగా వెళ్లి శాసనసభ్యులు బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు తక్షణమే నిధులు కేటాయించాలని జేఏసీ అధ్యక్షుడు రామతీర్థం అమ్రేష్ చైర్మన్ గద్దం నాగేంద్ర లు రెప్రెజెంటేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో ఏమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి. ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం ఎద్దుల మార్కెట్ సమీపంలో 1.60 ఎకరాముల స్థలాన్ని కేటాయించారని గుర్తు చేశారు, మీ ప్రభుత్వ హాయంలో మీరే భవన నిర్మాణం కోసం మూడు కోట్లు కేటాయించి భవన నిర్మాణం పూర్తి చేసి ఎస్సీ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని మాట్లాడారు. అందుకు శాసనసభ్యులు జయనాగేశ్వర్ రెడ్డి స్పందిస్తూ ఎస్సిల సామాజిక ఆర్థిక ఎదుగుదల కోసం తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని అసెంబ్లీ సెషన్స్ అయిపోయిన వెంటనే మీ జేఏసీతో సంప్రదింపులు జరిపి ప్రాణాలిక బద్దంగా ఒక ప్రక్రియ రూపంలో భవన నిర్మాణాన్ని పూర్తి చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం మరియు దళిత బహుజన జేఏసీ నాయకులు ప్రసన్నకుమార్, కదిరికోట బతుకమ్మ ,నరసప్ప సుమల చార్లెస్, బిఎస్ఎస్ నాయకులు మల్లేష్ ,మునెప్ప వీరి ఆధ్వర్యంలో 100 మంది పాల్గొన్నారు.

## కోటనందూరు-1-2 మరియు కె.ఈ. చిన్ని పాలెం గ్రామాల సచివాలయలు తనిఖీ చేసిన ఎంపీడీవో.....



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు-1%థ%2 మరియు కేఈ చినిపాలెం గ్రామాల సచివాలయలు ఎంపీడీవో వెంకట నారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. సచివాలయలలో రికార్డులను, సిబ్బంది హాజరును, సర్వే నిర్వహణ, సచివాలయం లందు ఉద్యోగుల పనితీరు మొదలగు అంశములు అన్నియు పరిశీలించి, కార్య దర్శి వారికి, సచివాలయల ఉద్యోగులకు సూచనలు సలహాలు జరిగినది. ప్రభుత్వం వారు అత్యంత ప్రతిష్ఠత్మముగా చేపడుతున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయి నుండి అమలు జరుగుతున్న విధానంపై సచివాలయం ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సచివాలయ ఉద్యోగి తమకు అప్పగించిన విధానాలను సక్రమంగా నిర్వహించాలని, తప్పనిసరిగా విధులకు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హాజరుకావాలని, సర్వేనందు ప్రగతి కనిపించాలని తెలిపి యున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తానని తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. టిడిపి నాయకుడు సబ్నివీసు కృష్ణమోహన్ ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా శుక్రవారం మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలహితం కోరే పురోహితుల సంక్షేమం అందరి బాధ్యత అన్నారు. బ్రాహ్మణ సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తానని తెలియజేశారు. డైరెక్టర్ గా ఎన్నికైన కృష్ణమోహన్ ను అభినందించారు. బ్రాహ్మణుల అభివృద్ధికి నిస్వార్ధంగా పనిచేయాలని కోరారు.

## ముత్యాలమ్మ అమ్మవారి దయతో అభివృద్ధి సాధిద్దాం ఎమ్మెల్యే బొలిశెట్టి



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం): శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి వారి ఆశీస్సులతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కార్యాలయంలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దసరా మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయంలోసంప్రదాయబద్ధంగా జరిగే దసరా ఉత్సవాలలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని కోరారు. కార్యక్రమంలోఆలయ ఈవో హరే రామ్ ప్రసాద్, అన్నమనేడి భవాని రాజు, అన్నమనేడి శ్రీనివాసరావు, కైరం నాగ భాస్కరరావు పాల్గొన్నారు.



# పల్లకిలో పెళ్లికూతురు



నాకు ఎనిమిదేళ్లు ఉన్నప్పుడు ఒకేసారి మా దగ్గరి బంధువుల పెళ్లిళ్లు రెండు వచ్చాయి. అయితే.. రాయపర్తి పెళ్లి సందర్భంగా.. అమ్మ సందూక పోవడం, మళ్లీ దొరకడం గురించి చెప్పుకొన్నాం కదా! ఇప్పుడు మా మేనత్త కూతురి పెళ్లి ముచ్చట్లు.. మేం రాయపర్తి నుంచి వచ్చేసరికే ఇక్కడ ఇందిర వదిన పెళ్లి పనులు మొదలయ్యాయి. ఆడబిడ్డ కూతురి పెళ్లి కదా! మా అమ్మ కొంగు నడుముకు చుట్టి.. వెంటనే పెళ్లి పనుల్లో దిగింది. నాన్న అప్పటికే పూర్తి బిజీగా ఉన్నాడు. అత్తయ్య వాళ్లది బెంగుళూరు టైల్స్ ఇల్లే! అయినా అందంగా ఉండేది. ఇంటి ముందే పందిరి. ఓ పక్క జాజి తీగె, మరోపక్క మల్లె తీగె పాకి.. గుత్తులు గుత్తులుగా పూలుపూసి అందంగా ఉండేది. వదిన పెళ్లికోసం నాన్నే దగ్గరుండి తాటికమ్మలు కొట్టించి.. వాకిలంతా పందిళ్లు వేయించాడు. ఇంటి వెనుకకూడా మొత్తం పందిళ్లే వేసి.. కంది పొరకతో చుట్టూ గోడల్లాగా కట్టారు. వంటలకు వేరే దళ్లు కట్టించారు. వాగులోంచి ఇసుక తెప్పించి ఆ పందిళ్ల కిందే ఓ మూలగా పరిచి.. దాంట్లో వడ్ల గింజలు చల్లారు. రోజూ నీళ్లు చిలకరించడంతో ఆకుపచ్చని వరి మొలకలు వచ్చి.. అక్కడంతా చిన్న వరిచేనులాగా ఉండేది. ఆ ఇసుకలో పొడవునా పెద్ద మట్టికుండలు కొత్తవి తెప్పించి.. అందులో మంచినీళ్లు పోసి, పైన మట్టి కంచుళ్లు (మూతలు) పెట్టారు. అందులో నీళ్లు చల్లగా, తియ్యగా ఉండేవి. ఆ నీళ్లు తాగితే.. మళ్లీ దాహమే వేసేది కాదెందుకో!? ఆ నీళ్లలో ఎవరూ చేతులు పెట్టకుండా ఓ పొడవాటి అల్యూమినియం గంటెతో పోసుకునే ఏర్పాటు ఉండేది. మేము ఎవరమైనా వాటి దగ్గరగా వెళ్లామో.. "ఏయ్ పిల్లగాండ్లూ! ఆ నీళ్లల్ల చేతులు పెట్టి పాడు చెయ్యకుండి" అంటూ వంటచేసే అమ్మగారు పరిగెత్తుకొచ్చేది. విడిదింటికి పెళ్లివాళ్లు రాగానే.. ఆ నీళ్లతోనే నిమ్మకాయలతో షర్బత్ చేసి ఇచ్చారు. ఆ షర్బత్ రుచికి.. అబ్బో! ఇప్పటి ఏ కూల్ డ్రింకూ సరిపోదు. ఇక ఒకాయన నాలుగు రోజుల ముందే గులాబీ, పసుపు, లేత నీలం, తెలుపు, ఎరుపు, లేత ఆకుపచ్చ రంగు కాగితాలు తెచ్చి ఓ పెద్ద కత్తెరతో అందమైన డిజైన్లు కట్ చేసేవాడు. గోధుమపిండి ఉడకపెట్టి చేసిన లైతో.. దూలాలకూ, వాసాలకూ, చేరేడులకూ (గుమ్మాలకు) అతికించేవాడు. ఆయన కత్తెరను చకచకా తిప్పుతూ హంసలూ, నెమళ్లూ, ఏనుగులూ, ఆకులూ, పువ్వులూ.. ఇలా రకరకాల డిజైన్లు కత్తిరిస్తుంటే, మా క్రాఫ్ట్ సారు కంటే ఈయనే పెద్ద ఆర్టిస్టు అనిపించేది. పిల్లలమంతా ఆయన చుట్టూ కూర్చొని ఏది తెమ్మంటే అది తెచ్చిస్తూ ఉండేవాళ్లం. ఆ పెళ్లిలో ఒక సంఘటన నాకు బాగా గుర్తుంది. పల్లకీకి రకరకాల పూసల హారాలు వేలాడదీసి అందంగా తయారుచేశారు. పెళ్లి అయ్యాక పెళ్లికొడుకు అలిగి విడిదింటికి వెళ్లాడని చెప్పారు. మా వదినను ఫొటోలో గోదాదేవిలా బాగా తయారుచేసి, ఆ పల్లకిలో కూర్చోబెట్టి మోస్తూ తీసుకెళ్లారు. బోలెడు మంది ఆడవాళ్లు, మగవాళ్లు ఊరేగింపుగా బయల్దేరి విడిదింటికి వెళ్లారు. బ్యాండు వాళ్లు దసరా బుల్లోడు పాటలు వాయిస్తుంటే.. పిల్లలమంతా ఆ గుంపులోనే ఎలాగూ ఉంటాం కదా! అక్కడికి వెళ్లాక పెద్దవాళ్లు ఏవో జోకులు వేసుకుని నవ్వుకున్నారు. పెళ్లికొడుకు లేచి మాతోబాటు వచ్చేయబోతుంటే.. వాళ్ల వాళ్లంతా "లేదు.. లేదు.. అమ్మాయి ఒక పాట పాడాల్సిందే! అందాక లేచేదే లేదు" అన్నారు. ఇక పెళ్లికూతుర్ని కూచోబెట్టి అందరూ చుట్టూ చేరారు. "పాడు పాడు" అంటుంటే ఏం పాడుతుంది పాపం! అయితే.. కావాలనే పాడిందో, ఆ టైంకి ఏమీ గుర్తురాలేదో గానీ.. అందర్నీ ఆశ్చర్యపరుస్తూ ఓ పాటైతే పాడింది. "చీకటిలో.. కారు చీకటిలో.. కాలమనే కడలిలో.. శోకమనే పడవలో.. ఏ దరికో.. ఏ దెసకో.." అంటూ సాగిందా పాట. విన్నవాళ్లంతా ఏమనాలో తెలియక.. అలాగే చూస్తుండి పోయారు. పెళ్లికొడుకు నవ్వుతూ చూస్తుంటే వాళ్ల వాళ్లెవరో.. "ఉంకో పాట పాడమ్మా! పెండ్లి కదా.. అటువంటి పాటలు పాడొద్దు. కొంచెం సంతోషపడే పాటపాడితే బాగుంటది" అన్నారు. దాంతో వదిన గొంతు సవరించుకుని.. "రాజశేఖరా నీపై మోజు తీరలేదురా! రాజసాన ఏలరా!" అని పాడగానే అందరూ ముసిముసి నవ్వులు నవ్వుతూ మురిసిపోయారు. తరువాత మళ్లీ అందరూ పెళ్లికొడుకునూ, పెళ్లికూతురునూ పల్లకిలో కూర్చోబెట్టి ఊరేగింపుతో పెళ్లింటికి తీసుకొచ్చాక భోజనాలు చేశారు. సాయంత్రం అప్పగింతలయ్యాక.. వదిన వెళ్లిపోతుంటే ఆడవాళ్లంతా బాగా ఏడ్చారు. ప్రతివాళ్లూ పెళ్లి కూతురు దగ్గరికి రావడం, ఆమెను కౌగలించుకుని.. "అత్తగారింటికి పోతున్నవా బిడ్డా!" అని ముక్కులు చీదుకుంటూ, కొంగుతో కళ్లు తుడుచుకుంటూ బిగ్గరగా ఏడవడం, పెళ్లి కూతురు కూడా వాళ్లతోబాటు ఏడవడం, ఇదంతా పెళ్లికొడుకు బిత్తరపోయి చూడటం. ఇప్పట్లా వధూవరులు పెళ్లిలోనే మాట్లాడుకోవడం అప్పుడుండేది కాదేమో మరి.. ఆయన కూడా పెళ్లికూతుర్ని ఊరుకుంచే ప్రయత్నమేదీ చేసినట్టు కనిపించలేదు. ఏదో విధంగా పెళ్లి కూతురు తనంత తానే దుఃఖాన్ని ఆపుకొని కొంచెం తేరుకునేసరికి.. పక్కింటి వాళ్లో, పాలు పోసేవాళ్లో, పిండిగిర్నీ వాళ్లో, కిరాణా కొట్టు వాళ్లో ఎవరో ఒకరు వచ్చి.. "పోతున్నవా తల్లీ!" అని మళ్లీ ఏడిపించడం.. పెళ్లి కూతురు ఏడ్చేసరికి "ఊకో అమ్మా.. ఆడిపుటుక పుట్టినాక తప్పుతదా! అత్తగారింటికి పోవలసిందే! ఇగ నీ చిన్నప్పటి ఆటలు, పాటలు అన్నీ బంద్. గా వాళ్లు ఎట్ల జెబితే గట్ల ఇనాలె!" అంటూ మళ్లీ రెచ్చగొట్టి ఏడిపించేది. మొత్తానికి పెళ్లి బృందం బస్సు ఎక్కి వెళ్లిపోయేటప్పుడు బ్యాండ్ వాళ్లు దసరా బుల్లోడులోని 'చేతిలో చెయ్యేసి చెప్పు బావా!' పాట పాడటం మాత్రం మర్చిపోలేదు.

# సొమ్ముల పెట్టె దొరికెరా..



నేను ఎనిమిదేళ్ల పిల్లగా ఉన్నప్పుడు మా కజిన్ పెళ్లికోసం రాయపర్తి వెళ్లాం. ఆ ప్రయాణంలోమా అమ్మ సందూక మిస్ అయ్యింది. బస్సు దిగేటప్పుడు అమ్మ బ్యాగు పట్టుకుని దిగితే.. పైనున్న పెట్టెను నర్సి తీసుకొచ్చాడట. ఇంటికి వచ్చాక తెలిసింది.. అది మనది కాదని. ఇక అందరూ నర్సిని.. "ఏంది పిలగా! గది తెల్వలేదా?! పదహారేండ్ల పిలగానివి. ఎందుకొచ్చినట్టు? పెట్టె సరిగ్గ దింపుకోవద్దా? గిప్పుడు చూడు, అండ్ల ఉన్నవి ఎవరు తెచ్చిస్తరు? నువ్వు తెస్తవా?" అని నేరం అతనిదేనని నిర్ధారించారు. "వాడెవడో వానిపెట్టె మీరు దింపుకోని ఇటు రాంగనే.. వాడుకూడా మజ్జల ఎక్కడ్నో దిగిపోతె అయిపాయె! మీరు ఎతికినా వాణ్ని ఎక్కడ దొరుకబట్టరు?!" అని మరో అపశకున పక్షి అనడం.. ఇలా ఎవరికి తోచింది వాళు మొదలుపెట్టారు. దాంతో అమ్మకు బాగా ఏడుపు వచ్చింది. ఆ పెట్టెలోనే అమ్మ పట్టుచీరలు, మా కొత్త బట్టలతోబాటు నగలన్నీ ఉన్నాయి మరి. అంత నిస్సహాయతలోనూ.. "నర్సిగాడినేం అనకండి. వాణి తప్పేమున్నది. నేనే చూసుకుంటే అయిపోయేది" అన్నది. మా అత్తమ్మ వచ్చి కూడా ఏం చేయాలో ఏం చెప్పాలో తోచక.. "ఏం కాదులేవే శకుంతలా! నా బట్టలు కట్టుకుందువు. నువ్వు ముందుగాల మొహం కడుక్కోని చాయ్ తాగు" అన్నది. అక్కడున్న వాళ్లందరికీ మంచి టాపిక్ దొరికినట్టయి.. తమ తెలివితేటలతో రకరకాల ఊహాగానాలు చేసి చక్కటి స్క్రీన్‌ప్లేతో వివరించడం, చర్చించడం చేశారు. కాసేపటికి పెళ్లి కూతురు తండ్రి భద్రాద్రి మామయ్య (మేము ఆయన్ని రాయపర్తి మామయ్య అనేవాళ్లం) పెళ్లి పనుల్లో ఉన్నవాడల్లా వచ్చి.. "ఏం గాదు! నేను పొయ్యి ఎట్లనన్న వాణ్ని పట్టుకొని.. నీ పెట్టె నీకు తెచ్చిస్త! నువ్వు భయపడకు చెల్లే!" అని.. అందరితోటి "మీరంత చుట్టుచేరి దాన్ని ఏడిపిస్తున్నరా! ఏం గాదు, రేపు పొద్దున సూర్యుడు పొడిచే లోపల నేను తేకుంటె.. నా పేరు తీసి వేరే పేరు పెట్టుకుంట" అని అందర్నీ నవ్వించాడు.

వెంటనే తన పరపతిని ఉపయోగించి ఖమ్మంకు ట్రంక్‌కాల్ బుక్‌చేసి బస్‌స్టాండుకు ఆ బస్సులో పెట్టె సంగతి సమాచారం అందించాడు. పోలీసులకు కూడా చెప్పి ఉంచాడు. ఆ పెట్టెలో ఏమేం ఉన్నాయో అమ్మను అడిగితే.. అమ్మ ఆ బాధలో, కంగారులో వెంటనే ఏమీ చెప్పలేక పోయింది. దాంతో సూర్యం చిన్నాన్న (మా అమ్మకు మేనమామ కొడుకు.. కానీ, అక్కా %-% తమ్ముళ్లలా పెరిగారు) తనకు గుర్తున్నవన్నీ చెప్పాడు. మొత్తానికి మామయ్య తన కూతురు పెళ్లి ఆ మర్నాడు ఉన్నా, కొన్ని పనులు వేరేవాళ్లకు అప్పజెప్పి వెంటనే.. వీళ్లు తెచ్చిన సందూక తీసుకొని జీపులో బయల్దేరి ఖమ్మం వెళ్లాడు. అప్పటికే బస్సు ఖమ్మంలో ఆగగానే కంట్రోలర్ బస్సు దగ్గర రెడీగా ఉన్నాడట. మా పెట్టె తీసుకుని అతనెవరో దిగబోతుంటే ఆపి.. "ఈ పెట్టె గురించి తారుమారైందని కంప్లయింట్ ఒచ్చింది. మీరు కొంచెం సేపు ఆగండి" అన్నాడట. "ఎందుకైతది? ఈ సందూక నాదే!" అన్నాడట అతను. "అయితే అండ్ల ఏమున్నయో చెప్పండి! వేరేవాళ్లు గూడ ఒస్తున్రు. వాళ్లు ఒచ్చినంక వాండ్లనుగూడ అడుగుతం. మీ ఇద్దరి ముంగటనే పెట్టె పలగ్గొట్టి చూద్దాం. ఎవరు చెప్పింది కరెక్ట్ అయితె వాళ్లకు ఇచ్చేస్తం!" అన్నాడట కంట్రోలర్. ఆ ప్రయాణికుడు కొంచెంసేపు గునిసి.. "మొదలు వాళ్లు చెప్పనియ్యండి" అన్నాడట. ఈలోగా మామయ్య వెళ్లడం.. తను పట్టుకెళ్లిన లిస్టు ఇవ్వడం చేసేసరికి ఇద్దరు పోలీసులు కూడా వచ్చారట. అతడు మొదట తన దాంట్లో డబ్బు ఉందని అన్నాడు గానీ.. పోలీసులను చూసి మారు మాట్లాడకుండా తన పెట్టె తీసుకుని వెళ్లిపోయాడు. సహాయం చేసినందుకు వాళ్లకు మామయ్య దావత్ (ఇప్పటి రోజుల్లో ట్రీట్) ఇచ్చి.. ఆ మధ్యరాత్రి పెట్టె తీసుకుని విజయవంతంగా ఇంటికి వచ్చాడు. ఆ మర్నాడు మామయ్య.. "చూసిన్రా.. ఏడు సముద్రాల అవతల ఉన్నా సరే, సూర్యోదయం లోపల సందూక పట్టుకొని ఒస్తానన్నానా లేదా?! ఏం లాభం.. ఈ దేశపు మహారాజు అర్ధరాజ్యం, అందమైన రాజకుమారిని ఇస్తానని ఇంకా ఒస్తులేడేంది?!" అని తన సహజ ధోరణిలో అందర్నీ నవ్వించాడు. "చాలు.. సంబడం! బిడ్డ పెండ్లి చేసుకుంట అవ్వేం మాటలు?!" అని జానకి అత్తమ్మ చురచురా చూసింది. "లేకపోతే.. మా చెల్లెలి ఆభరణముల పేటిక పోవుటయా?! అదియునూ నేనుండగానే ?!" అని మామయ్య ఇంకా నవ్వాడు. పెళ్లిలో కూడా ఎవరో ఒకరు.. "నీ పెట్టె పోయిందటగద !" అని అమ్మను అడుగుతూనే ఉన్నారు. అమ్మ ఓపిగ్గా.. "అవును! పోయి భద్రాద్రి అన్నయ్య వల్ల దొరికింది" అని చెబుతూనే ఉంది. ఆ పెళ్లి మహా వైభవంగా జరిగింది. మధ్యాహ్నం భోజనాల తాలూకూ ఆఖరి బంతి అయ్యేసరికి రాత్రి భోజనాల వేళయ్యి వండేవాళ్లు, వడ్డించేవాళ్లు తీరిక లేకుండా పని చేస్తూనే ఉన్నారని చెప్పుకొన్నారు. పిల్లలమంతా పెళ్లి కూతురైన మా వదిననూ, పెళ్లి కొడుకునూ, ఆ పెళ్లి తంతునూ చూస్తూనే ఉన్నాం తప్ప.. ఆటలాడుకోవడానికి కూడా వెళ్లలేదు. ఆ పెళ్లిలోనూ, ఆ తరువాత వారం రోజులకే మా ఊళ్లో జరిగిన మా మేనత్త కూతురి పెళ్లిలోనూ బ్యాండ్ వాళు మొత్తం 'దసరా బుల్లోడు' పాటలే వాయిస్తూ హోరెత్తిస్తుంటే.. వింతగా అనిపించింది.

# కాళేశ్వరాన్ని పునరుద్ధరిస్తేనే మనకు భవిష్యత్తు




మానవ మనుగడకు కావాల్సినవి ప్రధానంగా గాలి, నీరు.సకల జీవకోటికి ప్రాణాధారమైన నీటి కోసం దేశాలు, రాష్ట్రాలు, ప్రాంతాల మధ్య యుద్ధాలూ జరుగుతున్నాయి. ఆ నీటి కోసం జరిగిన ఉద్యమ ఫలితంగానే తెలంగాణ ఏర్పడింది. తెలంగాణ చరిత్రను ఒకసారి పరికించి చూస్తే నాడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దుర్భరంగా ఉండే ది. ఒకవైపు కులవృత్తులు కనుమరుగైపోయి, మరోవైపు నీటి వసతి లేక రైతులు కరువు కోరల్లో చిక్కుకున్నారు. ఆకలి కేకలతో తెలంగాణలో బతుకలేక, చావలేక ఎన్నో కుటుంబాలు వలసెల్లిపోయాయి. కొంతమంది రైతులు ఉన్న ఊరిని, కన్న తల్లిని విడిచిపోలేక ఎడాపెడా బోర్లు వేసి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఒకప్పుడు తెలంగాణ అంటేనే కరువు.. రైతు ఆత్మహత్యలు.. వలసలకు కేరాఫ్ అడ్రస్. అలాంటి తెలంగాణ రూపురేఖలు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పూర్తిగా మారిపోయాయి. నేడు చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. భూగర్భ జలాలు పెరిగాయి. ఇదంతా కాళేశ్వరం పుణ్యం కాదా! తెలంగాణలో నేటికీ మెజారిటీ ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయానికి మూలమైన నీటి కోసం ఒక భారీ ప్రాజెక్టు నిర్మించడం తప్పా? అయినా తెలంగాణ ఉద్యమ నేపథ్యమే నీళ్లు, నిధులు, నియామకాలు. ఈ నీళ్ల సమస్య స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి తెలంగాణకు జీవన్మరణ సమస్యలా తయారైంది. అలాంటి సమస్యను కేసీఆర్ తరిమికొట్టారు. తెలంగాణ ఏర్పాటుతో మన నిధులు మనకు దక్కాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో నీళ్లూ దక్కాయి. అయితే, ఈ ప్రాజెక్టుపై మొదటినుంచీ కొందరు విష ప్రచారం చేస్తుండటం హేయం. సాధారణంగా నీరు ఎక్కువగా ఎక్కడైతే లభ్యమవుతుందో అక్కడే ప్రాజెక్టులు నిర్మిస్తారు. నది జన్మస్థానం నుంచి ఎంత కిందికి వెళ్తే అంత నీటి లభ్యత ఉంటుందనేది జగమెరిగిన సత్యం. జన్మస్థానం నుంచి నది కిందికి పయనించే కొద్దీ ప్రవాహ మార్గంలో ఉపనదులు, వాగులు, వంకలు, కాలువలు, పాయలు కలుస్తుంటాయి. అందుకే డిజైన్‌ను మార్చి, ప్రస్తుత ప్రాంతంలో ప్రాజెక్టును కట్టాల్సి వచ్చింది. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కాస్ట్ బెనిఫిట్ రేషియో గురించి చూద్దాం. ఈ కాస్ట్ బెనిఫిట్ రేషియోను అసలు ఎలా చూడాలి? అసలు ఏ రంగంలో చూడాలి? మానవాళికి తాగునీరు అందించే విషయంలో చూడాలా? లేదా మానవ మనుగడకు అవసరమైన ఆహారాన్ని అందించే వ్యవసాయరంగానికి కావలసిన నీళ్లను ఇవ్వడంలో చూడాలా? పారిశ్రామికరంగానికి నీళ్లను అందించి, ఉద్యోగాలు కల్పించినందుకు చూడాలా? అసలు ఏ రంగంలో చూడాలి? ఈ విషయమై మేధావులకు అవగాహన లేకపోతే ఎలా? ఇంకా నేడు కొంతమంది కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారు. అదేమిటంటే.. ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చినట్టయితే నేడు పంపుసెట్లు ఎందుకు పెరిగాయని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో పంపుసెట్లు గతంలో కంటే పెరిగాయనేది వాస్తవం. దానికి ప్రధాన కారణం భూగర్భజలాల పెరుగుదల, నాణ్యమైన విద్యుత్తు సరఫరా. భూగర్భజలాలు పెరగడానికి ప్రధాన కారణం కాళేశ్వరం. మరొక ప్రశ్న ఏమంటే.. గత ఖరీఫ్ సీజన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు వాడకపోయినా రికార్డు స్థాయిలో వడ్లు పండాయని చెప్తున్నారు. అదే రికార్డు పంట గత రబీ సీజన్‌లో ఎందుకు పండలేదు. ఎందుకంటే, కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లను ఖరీఫ్ కంటే రబీ సీజన్‌లో ఎక్కువగా వాడుతాం. ఇంకొక ముఖ్య విషయం ఏమిటంటే.. ఖరీఫ్‌లో వరి మాత్రమే ఎక్కువగా పండిస్తాం. అదే రబీ సీజన్‌లో వరితో పాటు అన్ని రకాల పంటలు పండిస్తాం. ఈ వాస్తవాలను గ్రహించాలి. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, మేధావులు కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవాకులు చెవాకులు పేలడం మానుకోవాలి. అర్ధసత్యాలు వల్లె వేయడం మాని కాళేశ్వరం ప్రాజెక్టు పునరుద్ధరణకు సమాయత్తం కావాలి. అప్పుడే తెలంగాణ రైతాంగానికి భవిష్యత్తు ఉంటుంది.

# పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు'



పట్టుగొమ్మలు'పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు' అని మహాత్మాగాంధీ అన్నారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం. అక్షరాస్యత, పరిశుభ్రత, స్వచ్ఛత, మద్యానికి దూరంగా ఉండటం, మౌలిక వసతులు కల్పన ద్వారా గ్రామాలు త్వరగా అభివృద్ధి సాధిస్తాయి. ఈ గ్రామానికి మూడు వైపుల నుంచి రెండు లైన్ల రోడ్లు, రోడ్లకిరువైపులా చెట్లతో గ్రామంలోకి స్వాగతం పలుకుతున్నట్టుగా ఉంటుంది. గత ఎనిమిదేండ్లుగా నా పరిశోధనలో ఈ గ్రామం అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించి మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ గ్రామం మత సామరస్యానికి పుట్టినిల్లు. ఈ గ్రామ జనాభా సుమారు 5,000, ఓటర్ల సంఖ్య సరిగ్గా 2400. సామాజిక వర్గాల వారీగా కుటుంబాలు ఎస్టీ: 5, ఎస్సీ: 230, బీసీ: 630, ఓసీ: 65, ముస్లిం మైనారిటీ: 40. ఈ గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం భూమి విస్తీర్ణం 4,192 ఎకరాలు. ఈ గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 3,300 ఎకరాల భూమి ఉన్నది. ఒక కుమ్మరి సామాజిక వర్గం తప్ప అన్ని కులాల వారు, అన్ని మతాల వారున్నారు. ఇదీ స్థూలంగా ఆ గ్రామ స్వరూపం. ఆ ఊరి పేరు తునికి ఖల్సా, మండలం వర్గల్, జిల్లా సిద్దిపేట. 1950, మే 21 వరకు ఈ గ్రామాన్ని తునికి అనే పేరుతో పిలిచేవారు. ఈ ప్రాంతంలో తునికి ఆకు (బీడీలు చేసే ఆకు) ఎక్కువగా లభించడంతో తునికి అనే పేరు వచ్చినట్టు చెప్తారు. ఖల్సా అనగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా కలిగి ఉన్న భూములని అర్థం. ఈ గ్రామంలో ఇప్పటికి దాదాపు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. (ఖల్సా అంటే స్వచ్ఛమైనది.) 1950, మే 22 నుంచి ఈ గ్రామాన్ని తునికి ఖల్సాగా ప్రభుత్వం పేరు మార్చింది. ఈ గ్రామం చుట్టుపక్కల తునికి పేరుతో తునికి మక్త, తునికి బొల్లారం గ్రామాలున్నాయి. ఈ గ్రామం నెహ్రూ ఓఆర్ఆర్‌కు 20 కిలోమీటర్ల దూరంలో, రాజీవ్ రహదారికి 6 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇక్కడ అన్నిరకాల రాజకీయ పార్టీలున్నాయి. ఇక్కడి వ్యవసాయ భూములు స్థానికులకు 1,113 ఎకరాలు, స్థానికేతరులకు 1,203 ఎకరాలున్నాయి. భూమి ఉన్న కుటుంబాల సంఖ్య 534, భూమి లేని కుటుంబాల సంఖ్య 396. సామాజిక వర్గాల వారీగా భూమి ఉన్న కుటుంబాల వివరాలు: ఎస్టీ: 0, ఎస్సీ: 135, బీసీ: 363, ఓసీ: 36, మైనారిటీ: 25. ఇక్కడి ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇక్కడికి వంటిమామిడి కూరగాయల మార్కెట్ దగ్గరగా ఉండటంతో ఆధునిక పద్ధతిలో కూరగాయలు సాగుచేస్తారు. కూరగాయలు, ఆకుకూరలు, వరి, ఆలుగడ్డ ఇక్కడి ప్రధాన పంటలు. ప్రధాన సాగునీటి వసతి బోర్లు, చెరువు కుంటలు. కొండపోచమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో ఇక్కడ భూగర్భ జలాలు పెరిగాయి. కూరగాయలు పండించడంతో ఇక్కడ రైతు, రైతు కూలీలకు నిత్యం పని దొరుకుతున్నది. రైతులకు, రైతు కూలీలకు చేతిలో ఎప్పుడూ డబ్బులుంటాయి. సుమారు 32 జతల ఎడ్లు, 46 ట్రాక్టర్లు, 19 ట్రాలీ ఆటోలు, 5 ప్యాసింజర్ ఆటోలు, 21 కార్లు, దాదాపు ప్రతి ఇంటికి ఒక సైకిల్ మోటార్ ఉన్నాయి. చాలామందికి పాలిచ్చే బర్రెలున్నాయి. 80 శాతం మంది అక్షరాస్యులే. ఇంత పెద్ద గ్రామంలో ఒక హోటల్, ఒక స్వీట్‌షాప్, ఐదు బెల్ట్ షాపులు మాత్రమే ఉన్నాయి. యువత కూడా వ్యవసాయం పనులు, రకరకాల కంపెనీలలో ఎవరి పనులకు వారు వెళ్లిపోవడం మూలంగా ఇక్కడ ఆరోగ్యకరమైన వాతావరణం ఉన్నది. ఇక్కడి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటున్నది. తక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులున్నారు. రెండు కుటుంబాలు మినహా దాదాపు అన్ని కుటుంబాలు వారి స్తోమతకు తగ్గట్టుగా అవసరాలు తీర్చుకునే స్థితిలో ఉన్నారు. ఇక్కడ పంచాయితీలు చాలా తక్కువ. చిన్న, చిన్న పంచాయితీలను కూడా గ్రామ పరిధిలో పరిష్కరించుకుంటారు. పోలీస్ స్టేషన్ వరకు ఈ గ్రామస్థులు పోరు అంటే అతిశయోక్తి కాదు. రాజకీయాలు, రాజకీయ పార్టీలు ఎన్నికల వరకే, ఎన్నికల తెల్లారి చాలా ఆత్మీయంగా కలిసి ఉంటారు. ఈ గ్రామం వర్గల్ మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఈ గ్రామ పంచాయతీలో 12 వార్డులున్నాయి. గ్రామ పంచాయతీలో 9 మంది సిబ్బంది పనిచేస్తారు. ఒక ట్రాక్టర్ ఉన్నది. గ్రామం ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంటుంది. ఐదు వాటర్ ట్యాంకులు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ, వంటగ్యాస్ కనెక్షన్ ఉన్నది. వ్యక్తిగత మరుగుదొడ్లున్నాయి. ఇక్కడ ఎక్కువగా ఆర్‌సీసీ ఇండ్లున్నాయి. ఈ ఊరు మాంసం విక్రయాలకు పేరుగాంచింది. గ్రామంలోని ప్రతి వీధికి సూచిక బోర్డులను ఏర్పాటుచేశారు. పార్కు, పార్కులో తెలంగాణ తల్లి, బతుకమ్మ విగ్రహాలు, జాతీయ జెండా ఉన్నది. గ్రామంలో చాలామంది జాతీయ నాయకుల విగ్రహాలున్నాయి. ఈ గ్రామంలో నూతన పంచాయతీ భవనం, జాతీయ బ్యాంకు, కరెంటు సబ్‌స్టేషన్, శ్మశానవాటిక, హైస్కూల్, ప్రైమరీ స్కూల్, అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్ పాఠశాల, రైతువేదిక, గ్రామ దేవతలు, అన్ని కులాలకు చెందిన పెద్ద పెద్ద దేవుని గుళ్లు, మసీదులున్నాయి. ఏటా ఏదో ఒక కులంవారు వారి వారి కులదేవతలకు పెద్ద ఎత్తున పండుగలు చేస్తారు. ఊరు నిండా సిమెంట్ రోడ్లు. గత ప్రభుత్వంలో 98 డబుల్ బెడ్‌రూంలు కట్టి అర్హులకు అందజేశారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా/ చేయూత పింఛన్ల వంటి పథకాలతో పాటు వృద్ధాప్య పింఛన్లు 179, వితంతు పింఛన్లు 184, వికలాంగుల పింఛన్లు 36, బీడీ వర్కర్స్ పింఛన్ 18, ఒంటరి మహిళల పింఛన్లు 9 మందికి వస్తున్నది. అటు వ్యవసాయం, ఇటు కంపెనీలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాల మూలంగా ప్రజల చేతిలో డబ్బులాడుతున్నాయి. గత ఎనిమిదేండ్ల నా పరిశోధనలో ఈ గ్రామం స్వయం సమృద్ధి సాధించి ఆర్థికపరమైన ఇబ్బందులకు గురికాకుండా ఉన్నది. గత పదేండ్లుగా ఒక రైతు, ఇద్దరు రైతుకూలీలు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ గ్రామంలో ప్రస్తుతం ఒక ఎకరా భూమి ధర రూ. ఒక కోటి పైన పలుకుతున్నది. పనిలో, సమష్టి నిర్ణయాలలో, గ్రామాభివృద్ధిలో ఈ గ్రామం మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నది.

# ప్రజల ప్రాణాలతో 'రసాయన' చెలగాటం



బ్రెజిల్‌లో జూన్ 3వ తేదీన 11వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరంలో వాతావరణ సంక్షోభంపై జరిగిన సెమినార్‌లో భారత్ తరపున ఎంపీ బైరెడ్డి శబరి అద్భుతంగా ప్రసంగించారు. 1970లో చిప్కో ఉద్యమాన్ని ప్రపంచం ముందుంచి, పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ చేస్తున్న కృషిని బ్రిక్స్ దేశాలకు వివరించారు. కానీ, ఆమె ప్రసంగానికి కొన్ని గంటల ముందు జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ విధ్వంసానికి పాల్పడింది. బహుశా ఈ ఘటన గురించి తెలిసి ఉంటే, ఆమె అలా ప్రసంగించేవారు కాదు. పర్యావరణం కాలుష్య భరితంగా మారుతున్న ప్రస్తుత కాలంలో వినాశనానికి దారితీస్తున్న అంశాలపై చర్చించుకోవాల్సిన బాధ్యత ఆరోగ్యవంతమైన జీవన మనుగడను కోరుకునేవారిపై ఉన్నది. చట్టాలను రూపొందించే స్థానాల్లోకి పారిశ్రామికవేత్తలు రావడంతో పర్యావరణ చట్టాలు వారికి చుట్టాలుగా మారిపోయాయి. అభివృద్ధి మాటున జరుగుతున్న పర్యావరణ విధ్వంసం గురించి తెలుసుకోకపోతే సకల జీవరాశుల భవిష్యత్తు తరాలను ప్రమాదంలోకి నెట్టినవారవుతాం. అభివృద్ధికి నోచుకోని,ఆర్థికంగా, విజ్ఞానపరంగా వెనుకబడిన ప్రాంతాలపై కార్పొరేట్ల కన్ను ఎప్పుడూ ఉంటుంది. సహజ వనరులు సమృద్ధిగా ఉన్న తెలంగాణలోని ఉమ్మడి పాలమూరు, ఏపీలోని కర్నూల్ జిల్లాల పరిధిలో ఉన్న తుంగభద్ర, కృష్ణా నదుల తీరం వెంట ఫ్యాక్టరీలను నెలకొల్పుతూ పాలకులే పర్యావరణ పరిరక్షణ చట్టాలను తుంగలో తొక్కుతున్నారు. పారిశ్రామికవేత్తలు రాజకీయ నాయకుల అవతారమెత్తడంతో పర్యావరణం మరింత ప్రమాదంలోకి జారుకుంటున్నది. తమ అభిప్రాయాలనే ప్రజాభిప్రాయాలుగా పోలీసుల పహారాలో వారు తీర్మానాలు చేసుకుంటున్నారు. భవిష్యత్తు తరాలకు మేలైన సమాజం కోసం గొంతెత్తే వారిని అభివృద్ధి నిరోధకులుగా, సంఘ వ్యతిరేక శక్తులుగా పాలకులు చిత్రీకరిస్తున్నారు.

గద్వాల జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరీ వద్దంటూ కొన్ని నెలలుగా అక్కడి రైతులు ఆందోళనలు చేస్తున్నారు. కానీ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు అర్ధరాత్రి స్వరాష్ట్ర కలలను ఛిద్రం చేస్తూ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి పూనుకున్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు నిషేధించిన పీఎఫ్‌వోఏ రసాయనం ఉత్పత్తిని చేపట్టవద్దంటూ అభిప్రాయాన్ని చెప్పేందుకు వెళ్లిన ప్రజలపై, ప్రజాసంఘాల నాయకులపై కర్నూల్ జిల్లా తుంగభద్ర నది ఒడ్డున రాజకీయ నాయకుడిగా మారిన పారిశ్రామికవేత్త దాడి చేయించారు. పర్యావరణ పరిరక్షణకు కాపలా ఉండాల్సిన నాయకులే కాలుష్య సమాజం కోసం పాకులాడుతుండటం దురదృష్టకరం. ఫ్యాక్టరీల ఏర్పాటుతో కొంత మేర ఆస్తి నష్టం జరిగినా.. నీరు, వ్యవసాయ భూమి లభ్యత తగ్గినా పర్వాలేదు. కానీ, తమ మనుగడే ప్రమాదంలో పడితే, భవిష్యత్తు తరాల ఉనికే ప్రశ్నార్థకంగా మారితే ప్రజలు కచ్చితంగా ఆందోళనలు చేస్తారు, చేయాలి కూడా. గద్వాల జిల్లా, కర్నూల్ జిల్లాల్లో ఏర్పాటుచేసే లేదా విస్తరించే ఫ్యాక్టరీల మూలంగా ఆ ప్రాంతాలకే నష్టం జరుగుతుందని అనుకోవడం పొరపాటే. ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల వాయు కాలుష్యంతో పాటు నేల, నీటి కాలుష్యం జరుగుతుంది. శ్వాసకోశ, చర్మ సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా పంటల దిగుబడి తగ్గిపోతుంది. నాణ్యత దెబ్బతింటుంది.

పాలమూరు గ్రామాల్లో వ్యవసాయమే ప్రధాన వనరు. రైతుల జీవనాధారాన్ని దెబ్బతీస్తే పాలమూరు జిల్లా మళ్లీ వలసలమయం అవుతుంది. కర్నూల్ జిల్లా నది ఒడ్డున విస్తరించాలని చూస్తున్న ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే రసాయనాల మూలంగా పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుందని నిపుణులు ఇప్పటికే ధ్రువీకరించారు. పీటీఎఫ్‌ఈ ఉత్పత్తిలో వాడే పీఎఫ్ఏఎస్(పర్- పాలీఫ్లోరోఅల్కైల్) రసాయనాలు పర్యావరణాన్ని కాలుష్యం చేస్తాయి. పీఎఫ్‌వోఏ వంటి హానికరమైన పదార్థాలను ఇవి విడుదల చేస్తాయి. పీఎఫ్‌వోఏ వాతావరణంలో సులభంగా కలిసిపోతుంది. అంతేకాదు, వాతావరణం నుంచి అంత త్వరగా తొలగిపోదని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్ సంస్థ ఈ రసాయనాన్ని క్యాన్సర్ కారకంగా వర్గీకరించింది. ఫ్యాక్టరీ యాజమాని ప్రభుత్వంలో భాగస్వామి కావడంతో పర్యావరణ ఉల్లంఘనలు యథేచ్ఛగా జరిగే ఆస్కారం ఉంటుంది. వరదలు వచ్చినప్పుడు రసాయన వ్యర్థాలు నదిలో కలిసిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే కర్నూల్ జిల్లాతోపాటు జోగులాంబ జిల్లాలోని అలంపూర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ ప్రాంతాలు భవిష్యత్తు లో క్యాన్సర్ ప్రభావిత ప్రాంతాలుగా మారుతాయి. ఈ ఫ్యాక్టరీ వల్ల తెలంగాణలోని నదీ తీర ప్రాంతాలకే ఎక్కువ నష్టం జరుగుతుంది.

పీఎఫ్‌వోఏ రసాయనం మూలంగా సంభవించే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించిన చాలా దేశాలు దీన్ని నిషేధించాయి. 2014లో అమెరికా, 2020లో యురోపియన్ యూనియన్ దీన్ని పూర్తిగా నిషేధించాయి. కానీ, మన దేశంలో, మన రాష్ట్ర సరిహద్దులోని తుంగభద్ర తీరం వెంబడి మాత్రం ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా రసాయనాల ఉత్పత్తికి పూనుకున్నారు. మే 14న జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో అక్కడి ప్రజాసంఘాల నాయకులపై దాడి జరిగింది. దీంతో కర్నూల్ జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన బాటపట్టారు. కానీ, తెలంగాణ ప్రభుత్వంలో మాత్రం చలనం లేదు. అమయాక ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ ఫ్యాక్టరీ నుంచి వెలువడే కాలుష్య కారక రసాయనాలపై విచారణ చేపట్టాలి. అంతేకాదు గద్వాల జిల్లాలో ఏర్పాటు చేయాలనుకుంటున్న ఇథనాల్ ఫ్యాక్టరీ మూలంగా కలిగే నష్టాలపై రైతులు, ప్రజాభిప్రాయాలను

## "ఒత్తిడి"కి లోనవుతున్నారా? - రోజూ 20 నిమిషాలు కేటాయిస్తే చాలంటున్న నిపుణులు!

ప్రకృతిలో నడక - ఇలా చేస్తే మంచిదంటున్న నిపుణులు!



నడక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. పార్కులు, తోటలు, అడవులు ఇలా ప్రకృతిలో నడవడం వల్ల ఇంకా ఎక్కువ ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నాయి. ప్రకృతిలో నడవడం కేవలం విశ్రాంతినిచ్చే కార్యకలాపం కాదని, ఇది మెరుగైన ఆరోగ్యం, శ్రేయస్సుకు మార్గమంటున్నారు. చెట్ల మధ్య నడక మానసిక ఆరోగ్యాన్ని, ఒత్తిడిని తగ్గించడానికి ఎంతో సహాయపడుతుందని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రకృతిలో నడక వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం! ప్రశాంతమైన అడవుల్లో తిరుగుతూ, పాదాల కింద ఆకుల క్రంచ్‌ను అనుభవిస్తూ, పక్షుల గానం వినడం, నీరు ప్రవహించే దృశ్యం వంటి సహజమైన అంశాలు మెదడుకు 'సాఫ్ట్ ఫాసినేషన్'ను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల మెదడుకు విశ్రాంతి దొరికి, తిరిగి పని మీద దృష్టి పెట్టే సామర్థ్యం పెరుగుతుందని వివరించారు. అంతేకాకుండా ప్రకృతి మధ్య గడిపే సమయం ఆందోళన, డిప్రెషన్, మానసిక అలసట లాంటి సమస్యలను తగ్గిస్తుందని పేర్కొన్నారు. కేవలం 20 నిమిషాలు ప్రకృతిలో గడిపితే ఒత్తిడికి కారణమైన కార్టిసాల్ అనే హార్మోన్ స్థాయిలు గణనీయంగా తగ్గాయని అధ్యయనంలో పేర్కొంది. ఫోన్లు లాంటి డిస్ట్రాక్షన్స్ లేకుండా నడిచినప్పుడు ఒత్తిడి మరింత తగ్గినట్లు గమనించారు. కనీసం 20 నుంచి 30 నిమిషాలు ప్రకృతిలో నడవడం వల్ల కార్టిసాల్ స్థాయిలు ఎక్కువగా తగ్గుతాయని అధ్యయనంలో పేర్కొంది.

### "రీల్స్" చూసి మందులు వేసుకుంటున్నారా? - వైద్యులు ఏం చెప్తున్నారంటే!



శారీరక ఆరోగ్యానికి : ప్రకృతిలో నడక కేవలం మనసుకే కాదు, శరీరానికి కూడా ఎంతో మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. పచ్చని వాతావరణంలో కేవలం 15 నిమిషాల నడక కూడా రక్తపోటు, హృదయ స్పందన రేటును తగ్గించి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. అంతేకాకుండా ప్రకృతిలో నడక ఓపికను పెంచుతుందని, శారీరక శ్రమను సులభతరం చేస్తుందని తెలిపారు. ప్రకృతి నడకలు మానసిక శక్తిని పునరుద్ధరిస్తాయని, మిమ్మల్ని మరింత దృష్టి కేంద్రీకరించేలా చేస్తాయని పలు పరిశోధనల్లో తేలింది. అంతేకాకుండా సృజనాత్మకత పెరగడంతో పాటు కొత్త ఆలోచనలు వస్తాయని చెబుతున్నారు. అంతేకాకుండా అక్కడి పచ్చదనం, సూర్యకాంతి సెరోటోనిన్ స్థాయిలను పెంచుతాయని పేర్కొన్నారు. దీంతో మానసిక స్థితి, శక్తి మెరుగుపరుస్తాయని తెలిపారు. తక్కువ శ్రమతో : పట్టణ ఉద్యానవనంలో 20 నిమిషాల పాటు ఉండే సమయంలో వ్యాయామం చేస్తున్నారా లేదా అనే దానితో సంబంధం లేకుండా ఎవరైనా సంతోషంగా ఉంటారని %ఒప్తవ ఖఅఅజవతీంఓఎ శీట-ూశ్రీఖుఝఝ ఫ్ దీఅతీఎఅఅస్త్రష్టుఎ% అధ్యయనంలో పేర్కొంది. ఈ క్రమంలో రోజువారీ జీవితంలో 20 నిమిషాల పాటు ప్రకృతిలో నడకను అలవాటు చేసుకోవడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా సులభమైన మార్గమని నిపుణులు చెబుతున్నారు. వయసుతో లేదా ఫిట్‌నెస్‌తో సంబంధం లేకుండా ఈ అలవాటు తక్కువ శ్రమతో ఆరోగ్యం మెరుగుపరుచుకోవాలనుకునే వారికి ఒక గొప్ప పరిష్కారమని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## రాత్రిపూట నిద్రలేవడానికి కారణాలు ఇవే!

రాత్రిపూట అదే పనిగా నిద్ర మేల్కొంటున్నారా?

- ఈ ట్రిప్స్ ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు!



సాధారణంగా మనిషి రోజుకు ఏడు నుంచి ఎనిమిది గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి. ఇది అందరికీ తెలిసిందే. అయితే చాలా మంది ఎనిమిది గంటలకు పైగా బెడ్? పైన ఉంటారు కానీ, వారు ప్రశాంతంగా నిద్రపోతున్నారనుకుంటే పొరపాటే! ఎంత తొందరగా నిద్రపోవాలని బెడ్? పైకి వెళ్లినప్పటికీ ఎంత సేపటికి నిద్రపట్టకపోవడం, ఒకవేళ నిద్రపోయినా రాత్రిపూట మధ్యమధ్యలో మెలకువ వస్తూ ఉంటుంది. ఇలా చాలా సార్లు మేల్కొనడం వల్ల నిద్ర సరిపోకపోవడంతో మరుసటి రోజంతా డల్?గా ఉంటారు. అయితే ఈ పరిస్థితి దీర్ఘకాలంలో ఇతర అనారోగ్య సమస్యలకూ దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. మరి, ఈ పరిస్థితికి కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### రాత్రిపూట చాలాసార్లు నిద్రలేస్తున్నారా?

రాత్రుళ్లు మధ్యలో తరచుగా మేల్కోవడం, మళ్లీ నిద్రపట్టకపోవడం సాధారణమైన విషయం కాదని అంటున్నారు. సర్కాడియన్ రిథమ్?లో లోమార్పులు, అధిక ఒత్తిడి నిద్రలేమికి కారకాలుగా చెబుతున్నారు. ఇది నిద్రపోవడం లేదా నిద్రపోవడం కష్టతరం చేసే ఒక సాధారణ రుగ్మతని పేర్కొన్నారు. దీని వలన మీరు చాలా త్వరగా మేల్కొని తిరిగి నిద్రపోలేరని, మేల్కొన్నప్పుడు కూడా అలసిపోయినట్లు అనిపించవచ్చని వివరిస్తున్నారు. అంతేకాకుండా నిద్రలేమి శక్తి స్థాయిని తగ్గించడంతో పాటు మానసిక స్థితిని, ఆరోగ్యం, పనితీరును జీవన నాణ్యతను కూడా ప్రభావితం చేస్తుందని అ౩% అధ్యయనంలో పేర్కొంది. ప్రపంచ జనాభాలో దాదాపు 10% మంది నిద్రలేమిని అనుభవిస్తున్నారని పలు అధ్యయనాల్లో వెల్లడైంది.

### ప్రకారం, నిద్రలేమి లక్షణాలు :

నిద్రపోయే ముందు ఎక్కువసేపు మేల్కొని ఉండటం తక్కువ సమయం మాత్రమే నిద్రపోవడం రాత్రి ఎక్కువ సమయం మేల్కొని ఉండటం అస్సలు నిద్రపోలేదన్న భావన చాలా త్వరగా నిద్ర లేవడం వయస్సు : వయస్సు పెరిగే కొద్దీ సర్కాడియన్ రిథమ్?లో మార్పులు వస్తాయని, ఇది నిద్ర నాణ్యతను తగ్గించడమే కాకుండా మేల్కొనే, నిద్రపోయే సమయాలను కూడా మార్చి, అనేకసార్లు మేల్కొనేలా చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడి : పని, పాఠశాల, ఆరోగ్యం, డబ్బు లేదా కుటుంబం గురించిన ఆందోళనలు రాత్రిపూట మనస్సును చురుగ్గా ఉంచుతాయని, దీని వలన నిద్రపోవడం కష్టమవుతుందంటున్నారు. వ్యక్తి మరణం లేదా అనారోగ్యం, విడాకులు లేదా ఉద్యోగం కోల్పోవడం వంటి ఒత్తిడితో కూడిన జీవిత సంఘటనలు కూడా నిద్రలేమికి దారితీయవచ్చని పేర్కొన్నారు. మందులు : కొన్ని యాంటిడిప్రెసెంట్స్, ఉబ్బసం లేదా రక్తపోటు కోసం వాడే మందులు నిద్రకు అంతరాయం కలిగిస్తాయని అధ్యయనంలో పేర్కొంది. కొన్ని నొప్పి నివారణ మందులు, అలెర్జీ, జలుబు మందులు, బరువు తగ్గించే ఉత్పత్తులు వంటి ప్రిస్క్రిప్షన్ లేకుండా లభించే అనేక మందులలో కెఫిన్, నిద్రకు అంతరాయం కలిగించే ఇతర ఉద్దీపనలు ఉంటాయని తెలిపింది. గ్యాస్ట్రోఇంటెస్టైనల్ రిఫ్లక్స్ డిసీజ్ పడుకునే ముందు తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. కానీ, రాత్రిపూట ఎక్కువగా తినడం వల్ల పడుకున్నప్పుడు అసౌకర్యంగా అనిపించవచ్చని తెలిపారు. అంతేకాకుండా చాలా మందికి గుండెల్లో మంట కూడా వస్తుందని పేర్కొన్నారు. ఈ సమస్య మిమ్మల్ని రాత్రిళ్లు మేల్కొని ఉంచవచ్చని వివరించారు. అంతేకాకుండా ఆర్థరైటిస్, డిప్రెషన్, పురుషులలో ప్రోస్టేట్ గ్రంథి పెరగడం, మెనోపాజ్ వంటి సమస్యల కారణంగా కూడా రాత్రిపూట సరిగ్గా నిద్రపోలేరని చెబుతున్నారు.

రాత్రిపూట చాలాసార్లు నిద్రలేస్తున్నారా?

రాత్రిపూట ప్రశాంతంగా నిద్రపోవడం ఎలా?:

రోజు ఒకే సమయానికి పడుకోవడానికి, నిద్రలేవడానికి ప్రయత్నించండి.

పడకగదిని సౌకర్యవంతంగా, చీకటిగా, నిశ్శబ్దంగా ఉంచుకోండి.

పడుకునే ముందు ధ్యానం చేయడం, పుస్తకం చదవడం లాంటివి అలవాటు చేసుకోండి.

నిద్రపోయే ముందు ఫోన్, టీవీ, కంప్యూటర్ లాంటివి చూడటం ఆపివేయండి.

## ప్లేయర్లకు అలర్ట్- బ్రాంకో టెస్ట్ డెమో వీడియో పోస్ట్ చేసిన బీసీసీఐ

బ్రాంకో టెస్టు డెమో- త్వరలోనే ప్లేయర్లకు బ్రాంకో టెస్టు?



టీమ్ఇండియా ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను పరీక్షించేందుకు బీసీసీఐ ప్రస్తుతం యో యో టెస్టు చేస్తోంది. ఇందులో పాసైతే ఆటగాళ్లకు మైదానంలోకి దిగేందుకు గ్రీన్ సిగ్నల్ వస్తుంది. ఈ యోయో టెస్టుతో పాటు బ్రాంకో టెస్టును కూడా నిర్వహించాలని బోర్డు ఆలోచిస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే త్వరలోనే ఈ బ్రాంకో టెస్టును అమలుచేసేందుకు బీసీసీఐ ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే బ్రాంకో టెస్టు కాస్త ప్రమాదకరమని అందుకే ఈ టెస్టు చేయాలన్న ఆలోచను బీసీసీఐ విరమించుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. కానీ, బీసీసీఐ తాజాగా షేర్ చేసిన వీడియోతో త్వరలోనే బ్రాంకో టెస్టును ఆటగాళ్లకు తప్పనిసరి నిర్వహిస్తారని అర్థం అవుతుంది. మరి ఆ వీడియోలో ఏముందంటే? భారత క్రికెట్‌లో బ్రాంకో టెస్టును అమలుచేయాలని భావించిన స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్ ఆడ్రియన్ రౌక్స్ చివరికి రంగంలోకి దిగాడు. ఆసియా కప్ టోర్నమెంట్ కోసం ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్న భారత ఆటగాళ్లకు బ్రాంకో టెస్టు ఎలా నిర్వహిస్తారో డెమో ఇచ్చాడు. మరి ఈ వీడియో చూశారా "ఈ రోజు మనం చేసిన రన్ బ్రాంకో టెస్ట్. ఇది కొత్త టెస్టు కాదు అలాగే కొత్త ప్రమాణంగా కనిపించినా, వివిధ క్రీడా రంగాల్లో ఇది కొన్ని సంవత్సరాలుగా వినియోగంలో ఉంది. ఇప్పుడు మనం దీనిని రెండు రకాలుగా ఉపయోగించుకుంటున్నాం. మొదటిది ట్రైనింగ్ మెకానిజం. రెండోది ఆటగాళ్ల ఫిట్‌నెస్ స్థాయిని అంచనా వేసేందుకు. ఈ టెస్ట్‌ను ఎక్కడైనా నిర్వహించొచ్చు. దేశంలోనా, విదేశాల్లోనా అన్న తేడా ఉండదు. ఫారిన్ టూర్?లకు వెళ్లినప్పుడు ఇది ఉపయోగడుతుకుంది. తమతమ శారీరక ఫిట్?నెస్ తెలుసుకోవడానికి ఆటగాళ్లకు ఇది సులభమైన మార్గం" "ఇటీవల క్రికెట్‌లో అనేక మార్పులు జరిగాయి. మనకు ప్రస్తుతం అనేక స్కిల్స్ ఉన్న ప్లేయర్లు ఉన్నారు. అయితే అలాంటి వాళ్ల కెరీర్?ను మరింత ఎక్కువ కాలం కొనసాగేలా చేయడానికి ఫిట్?నెస్ అవసరం. గాయాల నివారణ కోసం అవసరమైన చర్యలన్నీ తీసుకుంటాం. ఆటగాళ్లు ఎక్కువ సీజన్లు ఆడేలా పర్యవేక్షిస్తాం. భారత క్రికెటర్లలో కనిపించే విధేయత, కృషి నాకు ఎంతో ఇష్టం. ఐపీఎల్ సందర్భంలో అనేక మంది ప్లేయర్లతో కలిసి పనిచేసిన అనుభవం నాకు ఉంది" అని ఆడ్రియన్ తెలియజేశాడు. కాగా, ప్రస్తుతం టీమ్ఇండియా దుబాయ్?లో ఉంది. ఆసియా కప్ టోర్నీలో అడుతోంది. ఇప్పటికే ఆతిథ్య జట్టుతో ఆడిన భారత్ భారీ విజయం నమోదు చేసింది. 58 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కేవలం 4.3 ఓవర్లలోనే ఛేదించంది. ఇక మరో రెండు రోజుల్లో పాకిస్థాన్?తో మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్? సెప్టెంబర్ 14న దుబాయ్ వేదికగా జరగుతుంది.

## గవరి పని వాళ్లు చేస్తే బెటర్'- పాక్?తో మ్యాచ్?

## కాంట్రవర్సీపై మాజీ క్రికెటర్ బిగ్ స్టేట్?మెంట్



భారత్- పాక్ మ్యాచ్ బాయ్?కాట్ ట్రెండ్?పై మాజీ క్రికెటర్ రియాక్షన్- ఏమన్నాడంటే?

2025 : 2025 ఆసియా కప్?లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మోస్ట్ అవెయిటెడ్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 14)న రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో అందరి కళ్లీ ఈ పోరుపైనే ఉన్నాయి. టోర్నీ మొత్తంలో ఇదే హై వోల్టేజ్ మ్యాచ్ అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఫైట్?? కోసం ఓవైపు ఫ్యాన్స్? వెయిట్ చేస్తుంటే, మరోవైపు ఈ మ్యాచ్?ను రద్దు చేయాలంటూ మరికొందరు అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్?తో టీమ్ఇండియా క్రికెట్ ఆడవద్దంటూ కొందరు పోస్ట్?లు షేర్ చేస్తున్నారు. మ్యాచ్?ను రద్దు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఈ కాంట్రవర్సీపై టీమ్ఇండియా దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు. ఆయన ఏమన్నారంటే? షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్? జరగనివ్వాలని కపిల్ దేవ్ ఫ్యాన్స్?ను కోరాడు. పదే పదే మ్యాచ్? రద్దు చేయాలని అడగకూడని అన్నాడు. మ్యాచ్?ను రద్దు చేయడం బీసీసీఐ చేతుల్లోనో, పీసీబీ చేతుల్లోనో లేదని చెప్పాడు. ఆ నిర్ణయం తీసుకోవాల్సింది ఇరుదేశాల ప్రభుత్వాలని కపిల్ దేవ్ రీసెంట్?గా మీడియాతో చిట్?చాట్?లో పేర్కొన్నాడు. "ఇది అద్భుతమైన జట్టు. టీమ్ఇండియాకు గుడ్ లక్. మనం మ్యాచ్? గెలుస్తామని నమ్మకం ఉంది. మన టీమ్ ట్రోఫీతో ఇంటికి తిరిగివస్తుందని ఆశిస్తున్నా. ఆటపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. మ్యాచ్? నెగ్గడంపైనే ఫోకస్ ఉంచండి. మీ పని క్రికెట్ ఆడడమే. ఎవరూ కూడా మ్యాచ్ ఆడడాన్ని పెద్ద సమస్యగా మార్చకండి. ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటుంది. ఆటగాళ్లు మీ పని మీరు చేయండి" అని కపిల్ దేవ్ అన్నాడు.

### మ్యాచ్?పై సుప్రీంకోర్టుకు

కాగా, ఈ మ్యాచ్?ను ఆపాలని కొందరు ఇటీవల సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. మ్యాచ్ జరగాడానికి కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో తమ పిటిషన్‌ను త్వరగా విచారించాలని పిటిషన్లు విజ్ఞప్తి చేశారు. అయితే దానికి కోర్టు నిరాకరించింది. ఇది క్రికెట్ మ్యాచ్ మాత్రమే. ఇందులో తొందరేం లేదని కోర్టు పేర్కొంది.

### బీసీసీఐ ఏం చెప్పింది?

పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్- పాక్ మధ్య రాజకీయ సంబంధాలు మరింత క్షీణించాయి. దీంతో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్ ఉండడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. ఈ పోరును బాయ్?కట్ చేయాలంటూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ద్వైపాక్షిన సిరీస్?లు తప్పా, మల్టీనేషనల్ టోర్నీల్లో పాక్?తో ఆడేందుకు భారత ప్రభుత్వ పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత్ మల్టీనేషనల్ టోర్నీల్లోనే పాత్?తో ఆడుతుంది. ద్వైపాక్షిక సిరీస్?ల్లో ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుంది. కాగా, ఈ టోర్నీలో గడిచిన 16 ఎడిషన్లలో మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్?ల్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్?ల్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్?ల్లో ఫలితం తేలలేదు.

## రాత్రిపూట నిద్రలేవడానికి కారణాలు ఇవే!

భారత్ పాక్? మ్యాచ్?- అలా ఎప్పుడూ జరగలేదు- ఈ ఆసక్తికర విషయం మీకు తెలుసా?

### ఆసియా కప్ 2025- ఈ ఇంట్రెస్టింగ్ విషయాలు మీకు తెలుసా?

2025 : 2025 ఆసియా కప్?లో భారత్ తొలి మ్యాచ్?లో విజయం నమోదు చేసి జోష్?లో ఉంది. యూఏఈపై భారీ తేడాతో నెగ్గి ఏకంగా ం10.483 రన్?రేట్ సాధించింది. అయితే మొదటి మ్యాచ్?లో ప్రత్యర్థి పసికూన కాబట్టి, ఫ్యాన్స్?కు ఆ మ్యాచ్? పెద్దగా కిక్ ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో టీమ్ఇండియానేకాదు క్రికెట్ అభిమానులంతా ఎదురుచూస్తోంది ఆ ఒక్క మ్యాచ్? కోసమే. అదోదే కాదు. భారత్- పాకిస్థాన్ హై వోల్టేజ్ మ్యాచ్. ఈ ఆదివారం (సెప్టెంబర్ 14) ఇండోపాక్ మ్యాచ్ ఉండనుంది. దుబాయ్ ఈ ప్రతిష్ఠాత్మక మ్యాచ్?కు వేదిక కానుంది. ఈ ఏడాది ఏప్రిల్?లో పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత టీమ్ఇండియా తొలిసారి పాకిస్థాన్?తో మ్యాచ్?లో తలబడడం సర్వత్రా ఆసక్తి కలిగిస్తోంది. దాయాదుల పోరుకు అంచనాలు పెరిగిపోయాయి. ఈ క్రమంలో ఆసియా కప్?లో భారత్- పాక్ పోటీ గురించి ఓ ఆసక్తికర విషయం మీకు తెలుసా? మరి అదేంటంటే? ప్రస్తుతం ఆసియా కప్ 17వ ఎడిషన్ జరుగుతుంది. గడిచిన 16 ఎడిషన్లలో ఇండియా- పాక్ ఇప్పటిదాకా మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్?ల్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్?ల్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్?ల్లో ఫలితం తేలలేదు. అయితే ఈ మ్యాచ్?లన్నీ గ్రూప్ స్టేజ్ లేదా సూపర్ 4 లేదా సెమీ ఫైనల్?ల్లోనే కావడం గమనార్హం. ఆసియా కప్ చరిత్రలో ఇప్పటిదాకా భారత్ - పాకిస్థాన్ ఒక్కసారి కూడా ఫైనల్‌లో తలపడలేదు. నమ్మడానికి కాస్త ఆశ్చర్యకర విషయమే అయినా ఇదే నిజం. ఈ టోర్నీ హిస్టరీలో భారత్ 8 సార్లు ఆసియాకప్ ఛాంపియన్?గా నిలిచింది. అయితే ఇందులో ఒక్కసారి కూడా ఫైనల్‌లో పాక్‌తో ఆడలేదు. మరోవైపు పాక్? కేవలం రెండుసార్లే టైటిల్ సాధించింది. ఇక టీ20 వరల్డ్?కప్, ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో మాత్రం భారత్- పాకిస్థాన్ ఢీ కొట్టాయి.

### ఇంకో ఇంట్రెస్టింగ్ విషయం



కాగా, 1984లో ఆసియా కప్ మొదలైంది. తొలి ఎడిషన్?లో కేవలం మూడు జట్లే టోర్నమెంట్?లో దిగాయి. భారత్‌తోపాటు పాకిస్థాన్, శ్రీలంక ఈ మూడు జట్లు అప్పుడు తలపడ్డాయి. అప్పుడు భారత్, శ్రీలంక ఫైనల్‌కు అర్హత సాధించాయి. ఇక రెండో ఎడిషన్ 1986లో అప్పటి పరిస్థితుల కారణంగా భారత్ టోర్నీకి దూరంగా ఉంది. తర్వాత 1991లో పాకిస్థాన్ ఆడలేదు. ఇక ఆ తర్వాత భారక్, పాకిస్థాన్ జట్లూ ఒకేసారి ఫైనల్‌కు చేరుకోలేదు. టీమ్ఇండియా 11 సార్లు ఫైనల్?కు చేరుకున్నా, అప్పుడు ప్రత్యర్థిగా పాక్ లేదు. భారత్ తర్వాత శ్రీలంక అత్యధికంగా ఆరుసార్లు ఛాంపియన్?గా నిలిచింది.

### అమ్ముడుపోని టికెట్లు

అయితే టోర్నమెంట్ ఏదైనా భారత్- పాక్ మ్యాచ్ అనగానే టికెట్లు గంటల్లోనే సోల్డ్ ఔట్ అవుతాయి. 2 వారాల ముందే టికెట్లు అన్ని అయిపోతాయి. కానీ అందుకు భిన్నంగా తొలిసారి ఈ హై వోల్టేజ్ మ్యాచ్?కు టికెట్లు పూర్తిగా సేల్ అవ్వలేదని తెలుస్తోంది. మ్యాచ్?కు రెండు రోజులే ఉన్నా ఇంకా టికెట్లు మిగిలే ఉండడం గమనార్హం.

## ఒకే ఓవర్‌లో 3 వికెట్లు- అయినా కుల్దీప్‌కు నెక్స్?

**కుల్దీప్ యాదవ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్?గా కుల్దీప్- అయినా తర్వాతి మ్యాచ్?కు జట్టు నుంచి తొలగించవచ్చట!**

: ఆసియా కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను భారత్ ఘనంగా ఆరంభించింది. బుధవారం (సెప్టెంబర్ 10) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్?తో జరిగిన మ్యాచ్?లో 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 93 బంతులు మిగిలి ఉండగానే భారత్ ఈ మ్యాచ్‌ను గెలుచుకుంది. స్టార్ బౌలర్ కుల్దీప్ యాదవ్ నాలుగు వికెట్లు నేలకూల్చి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా అందుకున్నాడు. అయితే కుల్దీప్ యాదవ్ చాలా రోజుల తర్వాత భారత తుది జట్టులో ఆడే అవకాశం పొందాడు. ఈ అవకాశాన్ని కుల్దీప్ రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. అద్భుతమైన బౌలింగ్‌తో కుల్దీప్? 2.1 ఓవర్లలో 7 పరుగులు ఇచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. అతను బౌలింగ్ చేసిన 9వ ఓవర్‌లో మూడు వికెట్లు పడగొట్టాడు. ఈ ఓవర్?లో రాహుల్ చోప్రా (3 పరుగులు), కెప్టెన్ ముహమ్మద్ వసీం (19 పరుగులు), హర్షిక్ కౌశిక్ (2 పరుగులు)ను ఔట్ చేశాడు. తర్వాతి ఓవర్‌లో కుల్దీప్ హైదర్ అలీని 1 పరుగుకే పెవిలియన్?కు చేర్చాడు. ఇలా నాలుగు వికెట్లతో కుల్దీప్ మ్యాచ్ విజయానికి ప్రధాన పాత్ర పోషించాడు.మ్యాచ్ అనంతరం భారత క్రికెట్‌లో కుల్దీప్ అద్భుత ప్రదర్శన కనబరిచాడని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే మంజ్రేకర్ చేసిన ఓ ట్వీట్ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. కమ్?బ్యాక్?లో యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ బాగా రాణించాడు. అతని అద్భుతమైన ప్రదర్శన ఉన్నప్పటికీ, తదుపరి మ్యాచ్?లో తనను మళ్లీ అతడిని జట్టు నుంచి తప్పించవచ్చని అన్నాడు. "కుల్దీప్ యాదవ్ ఒక ఓవర్‌లో 3 వికెట్లు తీశాడు. అతడు తదుపరి మ్యాచ్‌లో ఆడకపోవచ్చు" అని హాస్యభరితమైన ఎమోజీతో తన ఎక్స్? ఖాతాలో పోస్ట్‌ను షేర్ చేశాడు.

### ఇదే కారణమా?

నిజానికి, కుల్దీప్ యాదవ్‌ను తుది జట్టులో ఎంపిక చేయకపోవడంపై మంజ్రేకర్ పదే పదే టీమ్ఇండియా యాజమాన్యంపై గతంలో పలుమార్లు అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఇంగ్లాండ్ పర్యటన సమయంలో కూడా, భారత్? ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో కుల్దీప్ ఎంపికయ్యాడు. కానీ ప్లేయింగ్ 11లో ఆడలేదు. అలాగే, 2024 %ు%20 ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కుల్దీప్?ను టీమ్ఇండియా నుంచి తప్పించారు. అందుకే మంజ్రేకర్ ఇలా ట్వీట్ వేసి ఉంటాడని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. కాగా, కుల్దీప్ 4 వికెట్లతో ప్రత్యర్థి పతనాన్ని శాసించగా, శివమ్ దూబే 3 వికెట్లతో సత్తా చాటాడు. వరుణ్ చక్రవర్తి, పేసర్ జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్ తలో 1 వికెట్ పడగొట్టారు. దీంతో యూఏఈ 13.1 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో అలీషాన్ షరాఫ్ (22 పరుగులు) ముహమ్మద్ వసీం (19 పరుగులు) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. అనంతరం 58 పరుగుల లక్ష్యాన్ని భారత్ 1 వికెట్ కోల్పోయి 4.3 ఓవర్లలోనే అందుకుంది. ఓపెనర్లు అభిషేక్ శర్మ (30 పరుగులు, 16 బంతుల్లో), శుభ్?మన్ గిల్ (20ౖ, 9 బంతుల్లో) రాణించగా, సూర్యకుమార్ యాదవ్ 7 పరుగులు చేసి నాటౌట్?గా మ్యాచ్ ముగించాడు.

# ఇదేం డ్రెస్ మేడం భలే ఉందే..!



తెలుగు ప్రేక్షకులకు 'తడాఖా' సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ ఆండ్రియా జెరిమియా. ఈమె మల్టీ ట్యాలెంటెడ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈమె నటిగా ఎంట్రీ ఇవ్వడానికి ముందే ప్లే బ్యాక్ సింగర్‌గా చేసింది. తన గొంతుతో ఎంతో మంది హీరోయిన్స్ పాత్రలకు ప్రాణం పోసింది. పాట, మాట ఏదైనా ఆండ్రియా అదరగొట్టింది. నటిగా 2007లో పచ్చైకిలి ముత్తుచారం అనే తమిళ సినిమాతో నటిగా ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమాతోనే నటిగానూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. మొదటి సినిమాతోనే ఇంతటి ప్రతిభ కనబర్చిన ఆండ్రియాకు దక్కిన ప్రశంసల గురించి ప్రత్యేకంగా చెప్పాలి. ఆండ్రియా ముందు ముందు మరిన్ని సినిమాలు చేస్తుందని అప్పుడే అనుకున్నారు. అన్నట్లుగానే తమిళ్ తో పాటు ఇతర భాషల్లోనూ ఆండ్రియా వరుస సినిమాలు చేసే అవకాశాలు దక్కించుకుంది. వరుస తమిళ్ సినిమాలతో ఆండ్రియా జెరిమియా తడాఖా సినిమా తర్వాత తెలుగులో వచ్చిన ఆఫర్లను సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చిన ఆండ్రియా వరుసగా తమిళ సినిమాలను మాత్రమే చేస్తూ వచ్చింది. అప్పుడప్పుడు హిందీ, మలయాళ సినిమాలను సైతం చేసింది. చాలా ఏళ్ల తర్వాత తెలుగులో సైంధవ్ సినిమాను చేసిన విషయం తెల్సిందే. వెంకటేష్ హీరోగా వచ్చిన ఆ సినిమాలో ఆండ్రియా పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదు. దాంతో ఆమె మళ్లీ తెలుగులో కనిపించలేదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 18 ఏళ్లు అవుతున్నా ఇప్పటికే చేతిలో పలు సినిమాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈమె నాలుగు తమిళ సినిమాలు చేస్తోంది. అవన్నీ కూడా వివిధ దశల్లో ఉన్నాయి.

వచ్చే ఏడాదిలో కనీసం మూడు సినిమాలతో అయినా ఆండ్రియా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాదిలో ఈమె ఒక్క సినిమాను కూడా విడుదల చేయలేక పోయింది. సోషల్ మీడియాలో ఆండ్రియా అందాల షో సినిమాలు లేకున్నా సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా వైరల్ అవుతూనే ఉంటుంది.

తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. సాధారణంగానే ఆండ్రియా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆ ఫోటోలు ఎప్పుడూ నెట్టింట వైరల్ అవుతూ ఉంటాయి. ఈసారి అంతకు మించి అన్నట్లుగా థైస్ అందాలను చూపిస్తూ విభిన్నమైన ఔట్ ఫిట్ లో ఆండ్రియా చూపు తిప్పనివ్వడం లేదు. చాలా మంది నెటిజన్స్ ఇదేం డ్రెస్ మేడం భలే ఉంది అంటూ ఆమె షో ను తెగ ఎంజాయ్ చేస్తున్నారు. సెలబ్రిటీలు ఇలాంటి విభిన్నమైన ఔట్ ఫిట్ లను ధరిస్తేనే కదా జనాలు చూసేది అంటూ కొందరు ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. ఆండ్రియా ఈ అందాల షో ను కొందరు ఎప్పటిలాగే ట్రోల్ చేయడం మొదలు పెట్టారు. చిన్నప్పటి నుంచే ఆండ్రియా స్టేజ్ షో లు ఆండ్రియా తమిళనాడులోని అరక్కోణంలోని ఒక ఆంగ్లో ఇండియన్ కుటుంబంలో జన్మించింది. ఈమె తండ్రి మద్రాస్ హైకోర్ట్‌లో న్యాయవాది. చెన్నైలోని పెరంబూరులోని సెయింట్ జోసెఫ్స్ ఆంగ్లో ఇండియన్ కాలేజీ నుంచి డిగ్రీని తీసుకుంది. ఆండ్రియా ఎనిమిది ఏళ్ల వయసులోనే క్లాసికల్ పియానో నేర్చుకుంది. 10 ఏళ్ల వయసులో యంగ్ స్టార్స్ అనే జాక్సన్ ఫైవ్ స్టైల్ టీంలో భాగం అయ్యి స్టేజ్ షో లు ఇచ్చింది. థియేటర్ ఆర్టిస్టుగానూ ఆండ్రియా చేసింది.

నాటకాలు వేయడం ద్వారా నటనలో ప్రావిణ్యం సొంతం చేసుకుంది. స్టేజ్ షో లు చేయడంతో పాటు, పలు కార్యక్రమాల్లో ఆండ్రియా పాడటం వల్ల మంచి గుర్తింపు దక్కించుకుంది.

నటిగానే కాకుండా ఇప్పటికీ ఈమెను సింగర్‌గా చాలా మంది చూస్తూ ఉంటారు. ఆమె పాటలను ఇష్టపడే వారు చాలా మంది ఉంటారు.



## అంత మంది అతిథుల మధ్య 'మ్యాటర్' ఉంటుందా...?

బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ హీరోగా ఎంట్రీ ఇస్తాడు అనుకుంటే అందరికీ షాక్ ఇస్తూ దర్శకుడిగా ఎంట్రీకి సిద్ధం అయ్యాడు. ఇప్పటికే ఈయన దర్శకత్వంలో ఒక వెబ్ సిరీస్ రూపొందింది. ఆ వెబ్ సిరీస్‌ను ఈ నెల 18న ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయ బోతున్నారు. గత నెల రోజులుగా ఈ వెబ్ సిరీస్‌ను ప్రమోట్ చేస్తూ దర్శకుడు ఆర్యన్ ఖాన్ పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. బాలీవుడ్‌లో ఉన్న పరిస్థితులను కళ్లకు కట్టినట్లుగా చూపించేందుకు గాను ఆర్యన్ ఖాన్ ఈ 'ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్' వెబ్ సిరీస్‌ను రూపొందించాడు. కథ అనుసారం ఈ వెబ్ సిరీస్‌లో చాలా మంది నటీనటులు కనిపించబోతున్నారు. అంతే కాకుండా షారుఖ్ ఖాన్ కి ఉన్న క్రేజ్ తో ఈ వెబ్ సిరీస్‌లో బాలీవుడ్‌కి చెందిన ఎంతో మందిని గెస్ట్ పాత్రల్లో నటింపజేయడం జరిగిందట. %ూశ్రీంశీ =ఝు౦% - అధికారికంగా చెప్పలేదు కానీ చేసేది అలాగే! బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్.. ఇటీవల విడుదలైన ట్రైలర్ కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. బాలీవుడ్‌లో ఉన్న పరిస్థితులను ఈ వెబ్ సిరీస్‌లో చూపించడం కోసం దర్శకుడు ఆర్యన్ ఖాన్ చాలా లోతుగానే అధ్యయనం చేసినట్లు అనిపిస్తుంది. ఈ వెబ్ సిరీస్ కారణంగా ముందు ముందు గొడవలు జరిగే అవకాశాలు ఉన్నాయి. సినిమాలో చూపించలేని కంటెంట్ కనుకే ఈ కథను వెబ్ సిరీస్ రూపంలో దర్శకుడు ఆర్యన్ ఖాన్ తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాడు అంటున్నారు. హీరోగా ఆర్యన్ ఖాన్ కి చాలానే అవకాశాలు వచ్చాయి. కానీ తాను దర్శకత్వం చేయాలి అనే పట్టుదలతో తన తండ్రిని ఒప్పించి, తన కథతో మెప్పించి ఆయన్నే నిర్మాతగా చేసి ఈ వెబ్ సిరీస్‌ను రూపొందించాడు. ఈ వెబ్ సిరీస్ కంటెంట్ విషయంలో చాలా పాజిటివ్ టాక్ ఉంది. కానీ అతిథులు ఎక్కువగా ఉండటం కాస్త కలవరానికి గురి చేస్తుంది. షారుఖ్ ఖాన్ తనయుడు ఆర్యన్ ఖాన్ దర్శకత్వంలో.. సాధారణంగా జనం ఎక్కువ అయితే మజ్జిగ పలచన అవుతుంది అంటారు. ఇప్పుడు ఈ వెబ్ సిరీస్‌లోనూ అదే జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వెబ్ సిరీస్‌లో లెక్కకు మించిన అతిథి పాత్రలు ఉన్నాయి. ఆ పాత్రల్లో ప్రముఖ నటీనటులు కనిపించబోతున్నారు. కనుక వారందరికీ మినిమం ప్రాధాన్యత ఇవ్వడం కోసం దర్శకుడు తన కథ, కథనం విషయంలో ఎక్కడో ఒక చోట అయినా రాజీ పడాల్సి ఉంటుంది. అందుకే ఈ వెబ్ సిరీస్‌లో ఎక్కువ మంది అతిథులు ఉన్న కారణంగా మ్యాటర్ ఏమైనా మారుతుందా, అసలు మ్యాటర్ ఉంటుందా అనే చర్చ కొందరు లేవనెత్తుతున్నారు. సినిమా కాన్సెప్ట్ బాలీవుడ్ కాబట్టి, అతిథుల రాక వల్ల ఇబ్బంది ఏమీ లేదు అనేది కొందరి అభిప్రాయం. అసలు విషయం ఏంటి అనేది సిరీస్ స్ట్రీమింగ్ అయితే కానీ క్లారిటీ వచ్చే అవకాశం లేదు. ఆర్యన్ ఖాన్ హీరోగా సినిమా చేయాలి... బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ వెబ్ సిరీస్‌లో మంచితో పాటు, చెడును కూడా ప్రముఖంగా దర్శకుడు ఆర్యన్ ఖాన్ చూపిస్తాడు అంటూ యూనిట్ సభ్యులు అంటున్నారు. బాలీవుడ్‌లో చాలా ఏళ్లుగా ఉంటున్న వారికి ఈ సిరీస్ బాగా కనెక్ట్ అవుతుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. షారుఖ్ ఖాన్ వంటి సూపర్ స్టార్ వారసుడు ఇలా చిన్న వెబ్ సిరీస్ తో ఎంట్రీ ఇవ్వడం ఏంటో అంటూ చాలా మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో గత కొన్నాళ్లుగా ఈ వెబ్ సిరీస్ గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. కనుక ఇప్పటికే రావాల్సిన బజ్ వచ్చేసింది, కావాల్సిన విధంగా సిరీస్ కి ప్రమోషన్ దక్కింది. కనుక ముందు ముందు ఆర్యన్ ఖాన్ సినిమాలు కూడా చేసే అవకాశాలు ఉన్నాయి. ఆయన దర్శకత్వంతో పాటు నటనపై శ్రద్ధ పెట్టాలని షారుఖ్ అభిమానులు కోరుకుంటున్నారు.

## ఫలితం ముందే ఊహించి స్కిప్ కొట్టిందా?




ఇండస్ట్రీకి రానంత సేపే? అమాయకత్వం. వచ్చిన తర్వాత ఇక్కడ ఎలా మెలాగాలి అన్నది పరిశ్రమే నేర్పిస్తుంది. అవసరమైతే అలవాటుగా మార్చేస్తుంది. ఎలాంటి ప్రతికూల పరిస్థితులైనా ఎదుర్కునే ధైర్యాన్ని సైతం కల్పిస్తుంది. ఇక్కడ మంచి ఉంటుంది. చెడు ఉంటుంది. ఆ రెండింటినీ బ్యాలెన్స్ చేయగ లిగిన వాళ్లే నిలబడతారు. ఇలా పరిస్థితులను బట్టి ఇండస్ట్రీలో మెలగలిగిన వాళ్లకు తిరుగుండదు. ఆ మెలకువలే అవకాశాలకు బాట వేస్తుంటాయి. రాబోయే పరిస్థితులను అంచనా వేయగలిగే సామర్థ్యాన్ని అందిస్తుంటాయి. స్టార్ డైరెక్టర్ చొరవతో: తాజాగా ఓ స్టార్ హీరోయిన్ ఓ సినిమా ఫలితాన్ని పక్కాగా ముందే గుర్తించి వందశాతం సక్సెస్ అయిందా? అన్న సందేహం నెట్టింట వ్యక్తమవుతోంది . తాను ఇండస్ట్రీకి వచ్చినప్పుడు అమాయకురాలు అన్నారు. చూడటానికి బాగుంటుందనే మాట తప్పు! హీరోయిన్ గా పనికొస్తుందా? అని కొందరు డైరెక్టర్లు కూడా సందే హం వ్యక్తం చేసారు. అయినా సరే ఓ స్టార్ డైరెక్టర్ సాహసించాడు. హీరోయిన్ లుక్ లోకి మార్చడంతో? ఒక్క సారిగా సీన్ మారింది. సౌత్ లోనే ఆమె అంత అందగత్తె లేదు అన్నట్లు ప్రోజెక్ట్ చేసారు కాల క్రమంలో. సొంత నిర్మాణ సంస్థలాంటిదైనా: ఇండస్ట్రీ తలుచుకుంటే ఇలా జరుగుతుందనడానికి ఆమె ఓ ఉదాహారణ. కాల క్రమంలో ఓ నిర్మాణ సంస్థ తో మంచి అనుబంధం ఏర్పడింది. ఎంతో కాలంగా స్నేహంగాను మెలుగుతోంది. టాలీవుడ్ లో తన సొంత నిర్మాణ సంస్థగాను చెప్పుకుంటుంది. కానీ అలాంటి నిర్మాణ సంస్థ నుంచి తానే నటించిన ఓ సినిమానే ప్రమోట్ చేయలేదు. సోషల్ మీడియాలో దీనిపై పెద్ద ఎత్తున చర్చ సాగింది. నిర్మాతలు ఆమె వైపు నుంచి కూడా ఎంతో సున్నితంగానే వివరణ ఇచ్చే ప్రయత్నం చేసారు. అన్నది సినిమా రిలీజ్ తర్వాతే బయట పడిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకు దారి తీస్తోంది. ఇటీవలే ఆ స్టార్ హీరోయిన్ నటించిన లేడీ ఓరియేంటెడ్ చిత్రం రిలీజ్ అయింది. ఇటీవల రిలీజ్ అయినా సినిమా పరాజయాన్ని అమ్మడు ముందే గుర్తించి ప్రచారానికి దూరంగా ఉందంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. ఔట్ పుట్ చూసుకున్న తర్వాత తానెంత మాత్రం సంతృప్తిగా లేదని..అసలే ఫ్లాప్ ల్లో ఉన్న నటి మరోసారి మీడియా ముందుకొచ్చి హిట్ సినిమాగా ప్రమోట్ చేయడం ఎంత మాత్రం భావ్యం కాదని భావించి మీడియా ముందుకు రాలేదనే చర్చ సాగుతోంది.

## కిష్కింధపురి: బెల్లంకొండ ఫైనల్ గా ఏమన్నారంటే..



టాలీవుడ్‌లో ఒక ప్రత్యేకమైన ప్రాజెక్ట్‌గా రూపొందుతున్న కిష్కింధపురిపై మంచి అంచనాలు నెలకొన్నాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించారు. హారర్, మిస్టరీ, థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల ముందు హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సినిమా విశేషాలను పంచుకున్నారు. హారర్ జానర్‌లో ఫస్ట్ అనుభవం బెల్లంకొండ మాట్లాడుతూ.."నేను ఎక్కువగా మాస్ కమర్షియల్ సినిమాల్లోనే కనిపించాను. కానీ నాకు పర్సనల్‌గా డిఫరెంట్ జానర్స్ అంటే ఇష్టం. డైరెక్టర్ కౌశిక్ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. ఈ జానర్‌లో నేను ఎప్పటి నుంచో సినిమా చేయాలని అనుకున్నాను. కిష్కింధపురి ఆ కోరికను తీర్చింది. ఫస్ట్ టైమ్ థియేటర్స్‌లో చూసినప్పుడు సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా రాధాకృష్ణ గారి సౌండ్ డిజైన్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఇది థ్రిల్‌తో పాటు కొత్త అనుభవం ఇస్తుంది" అన్నారు. టెక్నికల్ స్ట్రెంత్, ప్రొడక్షన్ సపోర్ట్ సౌండ్, విజువల్స్, ఎఫెక్ట్స్ ఈ సినిమాకి ప్రత్యేకతని తెచ్చినట్లు హీరో పేర్కొన్నారు. "సౌండ్ డిజైన్‌లో, గ్రాఫిక్స్‌లో ఎక్కడా రాజీ పడకుండా నిర్మాత సాహు గారపాటి సినిమాను నిర్మించారు. హారర్ మిస్టరీ జానర్‌లో ఇంత టెక్నికల్ స్ట్రాంగ్‌గా సినిమాను తీయడం ప్రౌడ్‌గా అనిపిస్తోంది. ఆడియన్స్‌ని కొత్త రకం అనుభూతితో కదిలించగల సినిమా ఇది" అన్నారు. యాక్షన్, హారర్ మిక్స్ ఈ సినిమా యాక్షన్ గురించి చెబుతూ.. "యాక్షన్ కూడా కథలో భాగంగానే ఉంటుంది. ఆర్గానిక్‌గా, నేచురల్‌గా రూ పొందించాం. విజువల్ ఎఫెక్ట్స్, సౌండ్ కలిపి ఆడియన్స్‌కి థియేటర్లో సీట్ ఎడ్జ్ అనుభవం ఇస్తాయి. హారర్ సినిమాల్లో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడూ చూడలేదు. ఇది పూర్తిగా కొత్త బ్లెండ్" అని చెప్పారు. అనుపమ, వింటేజ్ సెట్ ప్రత్యేకతలు అనుపమ నటన గురించి మాట్లాడుతూ.. "ఆమె పాత్ర చాలా టఫ్. కానీ అద్భుతంగా చేసింది. కొత్తగా కనిపిస్తుంది. అలాగే సినిమాలో వింటేజ్ రేడియో సెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. రియల్ వాంటెడ్ హౌస్‌లో షూట్ చేయడం జరిగింది. అది నిజంగా పాతబడిపోయిన భవనం. తర్వాత వాళ్లకు కొత్త బిల్డింగ్ కట్టిపెట్టాం" అన్నారు. రాబోయే ప్రాజెక్టులు తన తదుపరి సినిమాల గురించి చెబుతూ "టైసన్ నాయుడు షూటింగ్ పూర్తైంది. పోస్ట్ ప్రొడక్షన్ జరుగుతోంది. హైందవ చివరి దశలో ఉంది. సమ్మె కారణంగా బ్రేక్ పడింది కానీ త్వరలో పూర్తవుతుంది. అలాగే పొలిమేర డైరెక్టర్ అనిల్‌తో ఒక న్యూ ఏజ్ థ్రిల్లర్ చేయబోతున్నాను" అని వెల్లడించారు. మొత్తానికి, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కాన్ఫిడెంట్ గా ఉన్నట్లు అర్థమవుతుంది. కిష్కింధపురి సాధారణ హారర్ సినిమాగా కాకుండా, మిస్టరీతో కూడిన వినూత్నమైన థ్రిల్లర్ అని క్లారిటీ ఇచ్చారు. మరి సినిమా ఏలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## శ్రీలీల: రెడ్ కలర్ చీరలో ధమాకా లుక్



టాలీవుడ్‌లో తన సొగసైన నటనతో పాటు స్టైలిష్ లుక్స్‌తో అభిమానులను అలరిస్తున్న శ్రీలీల, తాజాగా రెడ్ కలర్ చీరలో చేసిన ఫొటోషూట్‌తో మరోసారి హైలైట్ అయ్యింది. సింపుల్ అండ్ క్యూట్ స్టైల్‌లో కనిపించిన ఈ లుక్‌ను ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా, నిమిషాల్లోనే లక్షల లైక్స్ దక్కించుకుంది. "నిశ్శబ్దంలో రాసిన కథ" అంటూ ఇచ్చిన క్యాప్షన్ ఆమె లుక్‌కి సరిపోయేలా ఉంది. ఎరుపు చీరలో శ్రీలీల కాన్ఫిడెన్స్, ఆమె అందాన్ని మరింత మెరుగు పరచింది. డిజైనర్ బ్లౌజ్, మినిమల్ మేకప్‌తో తీసుకున్న ఫొటోలు సొగసుతో పాటు గ్లామర్ టచ్‌ను చూపిస్తున్నాయి. స్మైల్‌తో ఇచ్చిన పోజులు, ఆమె ఫొటోషూట్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ లుక్‌కి నెటిజన్లు మంచి రెస్పాన్స్ ఇస్తూ, "లేడీ క్రష్ ఆఫ్ ది డే" అంటూ కామెంట్లు చేస్తున్నారు. శ్రీలీల కెరీర్ విషయానికి వస్తే, "పెళ్లిసందడి" సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన ఆమె, మొదటి నుంచే మంచి ఫాలోయింగ్ తెచ్చుకుంది. ఆ తర్వాత "ధమాకా"లో రవితేజ పక్కన నటించి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. వరుసగా వచ్చిన "భగవంత్ కేశరి" వంటి సినిమాలు ఆమెను ప్రేక్షకులకు మరింత దగ్గర చేశాయి. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్టుల్లో నటిస్తూ బిజీగా గడుపుతోంది. ప్రత్యేకంగా చెప్పాలంటే, శ్రీలీలకు ఉన్న యాక్టింగ్ టాలెంట్‌తో పాటు ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా అభిమానులను బాగా ఆకట్టుకుంటోంది. ఆమె ఎంచుకునే డ్రెస్సులు, ఫొటోషూట్‌లలో చూపించే స్టైల్, గ్లామర్ టచ్ హైలెట్. ఈ కారణంగానే ఆమె ప్రతి అప్‌డేట్ ట్రెండింగ్ అవుతుంది. మొత్తంగా చూస్తే, శ్రీలీల తన కెరీర్ ప్రారంభ దశలోనే స్టార్ ఇమేజ్ సంపాదించుకుంది. సోషల్ మీడియాలోనూ అదే క్రేజ్‌ను కొనసాగిస్తూ, ప్రతి కొత్త లుక్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.